WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 191 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శనివారం 5 జూలై 2025 | వెల : 2-00




## వైసీపీ తాటాకు చప్పుళ్లకు
# భయపడం

- పవన్ కళ్యాణ్ మాస్ వార్నింగ్
- వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారు
- తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదు
- తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వం
- వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదు
- గొంతులు కోస్తామనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడం
- మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దాం

## ఫ్రీ హోల్డ్‌కు
# రైట్ రైట్



- అర్హత గల అసైన్డ్ భూములకు స్వేచ్ఛ కల్పించండి
- 22ఏలోని ఇనాం, చుక్కలు, షరతు పట్టా భూములకూ
- రెవెన్యూ శాఖకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- నిషేధిత జాబితా నుంచి తొలగించడంపై స్పష్టత
- ఆగస్టు 25 నుంచి కొత్త పాసు పుస్తకాల జారీ
- రెవెన్యూ శాఖపై సమీక్షలో సీఎం ఆదేశం
- వైసీపీ వారికి మేలు చేసేలా వార్తలు: అనగాని
- మంత్రి వాదనను తోసిపుచ్చిన చంద్రబాబు
- అన్నీ కరెక్టుగా ఉన్నవి ఎందుకు ఆపుతున్నారు?
- వార్తలో ఉన్నది అదే కదా అంటూ ప్రశ్న



## టీవీకే సీఎం అభ్యర్థిగా
# నటుడు విజయ్

- వేర్పాటువాదులతో పొత్తు ఉండదు: టీవీకే చీఫ్ విజయ్
- బీజేపీ విభజన రాజకీయాలు చేస్తోంది
- ఆ పార్టీ విష రాజకీయాలు తమిళనాడులో చెల్లవు
- ఈ ఎన్నికల్లో వేర్పాటువాదులతో పొత్తు ఉండదు



## కాంగ్రెస్ తీరు ఇప్పటికైనా మారాలి

- కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు
- గత 75 ఏళ్లుగా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓ ఓటు బ్యాంకుగా చూస్తోంది
- మైనార్టీల్లో చాలా మంది ఇప్పటికీ పేదవారిగానే ఉండిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణం
- మేం లౌకికవాదులం. కులం, మతం ఆధారంగా రాజకీయాలు చేయం

## భాజపాకు మహిళా సారథి?

- రేసులో నిర్మలా సీతారామన్, పురందేశ్వరి!
- జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో నూతన సారథుల నియామకాలు పూర్తి కావాలి
- ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులు ఖరారు
- ఈసారి భాజపా జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఊహాగానాలు

## రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది

- పచ్చమూకల పైశాచికత్వంపై వైఎస్ జగన్ ఆగ్రహం
- రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నెన్స్‌లతో ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోంది
- వైఎస్సార్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు, అరెస్టులు, అదీ వీలుకాకపోతే, తనవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు
- రాష్ట్రంలో ఎవ్వరికీ రక్షణలేని పరిస్థితులు నెలకొన్నాయి.



# కొత్త స్ట్రాటజీలో జగన్



- కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తి కావడంతో ఇక జనంలోకి వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు
- కొన్ని నియోజకవర్గాలలో ఇప్పటి వరకూ ఇన్ ఛార్జులను నియమించకపోవడంతో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు
- వైసీపీ ఖచ్చితంగా ఈ సారి అధికారంలోకి వస్తుందని భావిస్తున్న జగన్ అందుకు అనుగుణంగా కార్యకర్తలకు పెద్దపీట వేయాలని నిర్ణయించారు
- యువజన విభాగాన్ని పటిష్టం చేయడంతో పాటు పార్టీ అనుబంధ విభాగాలను కూడా మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు

స్వర్ణసాగరం విజయవాడ

వైసీపీ అధినేత వైఎస్ జగన్ వేగం పెంచారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తి కావడంతో ఇక జనంలోకి వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. అలాగే కొత్త నేతలకు కూడా అవకాశం కల్పించేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన వారిని ఇక పార్టీలోకి తిరిగి తీసుకోకుండా వారి స్థానంలో యువనేతలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. అందులో భాగంగానే నిన్న జరిగిన పార్టీ యువజన విభాగం నేతలతో జరిగిన సమావేశంలో మంచి నేతలను గుర్తించి పార్టీలోకి తీసుకు రావాలని అనడం కూడా అందులో భాగమేనని అంటున్నారు. కొన్ని నియోజకవర్గాలలో ఇప్పటి వరకూ ఇన్ ఛార్జులను నియమించకపోవడంతో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. వైసీపీ ఖచ్చితంగా ఈ సారి అధికారంలోకి వస్తుందని భావిస్తున్న జగన్ అందుకు అనుగుణంగా కార్యకర్తలకు పెద్దపీట వేయాలని నిర్ణయించారు. యువజన విభాగాన్ని పటిష్టం చేయడంతో పాటు పార్టీ అనుబంధ విభాగాలను కూడా మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. కేసులకు భయపడి వెనుకంజ వేయవద్దని పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందని భరోసా ఇస్తూ ఇక ఎఫెన్స్ లో వెళ్లేందుకు జగన్ నిర్ణయించుకుంటున్నట్లు తెలిసింది. అందుకే యువకులతో పాటు విద్యార్థి విభాగాన్ని కూడా బలోపేతం - మిగతా3లో

# టీవీకే సీఎం అభ్యర్థిగా నటుడు విజయ్

తమిళగ వెట్రి కళగం పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించింది. అలాగే ముఖ్యమంత్రి అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ అధినేత, ప్రముఖ నటుడు విజయ్ పేరును శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. శుక్రవారం ఉదయం చెన్నైలోని పార్టీ ప్రధానకార్యాలయంలో విజయ్ అధ్యక్షతన టీవీకే పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో విజయ్‌ను సీఎం అభ్యర్థిగా ఎన్నుకుంది టీవీకే కార్యవర్గం. అలాగే.. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించింది. అంతేకాదు పలు కీలక తీర్మానాలను ఆమోదించారు.

"బీజేపీ విభజన రాజకీయాలు చేస్తోంది. ఆ పార్టీ విష రాజకీయాలు తమిళనాడులో చెల్లవు. ఈ ఎన్నికల్లో వేర్పాటువాదులతో పొత్తు ఉండదు"

:::విజయ్

వచ్చే నెలలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని, అటుపై ఎన్నికల దాకా గ్రామగ్రామాన బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించింది. విజయ్‌ను ప్రజలకు మరింత దగ్గరగా తీసుకెళ్లేందుకు అవసరమయ్యే కార్యాచరణను సిద్ధం



చేయడానికి, దానిని అమలు చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని టీవీకే భావిస్తోంది.

అంతేకాదు.. తాజాగా అమిత్ షా చేసిన ఆంగ్ల భాష కామెంట్లు.. తమిళనాడుపై నేరుగా చేసిన దాడిగా టీవీకే పేర్కొంటూ ఖండించింది. బలవంతంగా హిందీని, సంస్కృత భాషను తమిళనాడులో ప్రవేశపెట్టే ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని తీర్మానంలో టీవీకే స్పష్టం చేసింది. అలాగే.. ఎలక్టోరల్ రివిజన్ చేపట్టాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాన్ని టీవీకే తప్పుబట్టింది. ఇది బీజేపీకి అనుకూలంగా జరుగుతున్న ప్రయత్నమేనని, రాష్ట్రంలో మైనారిటీల ఓట్లను తగ్గించే ప్రయత్నమేనని ఆరోపించింది. భారత సినీ పరిశ్రమలో అగ్రహీరోగా కొనసాగుతున్న విజయ్ రాజకీయ రంగ ప్రవేశం గురించి తమిళనాట మాత్రమే కాదు.. యావత్ దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. అనూహ్యంగా.. 2024 ఫిబ్రవరి 2వ తేదీన సెక్యులర్ సోషియల్ జస్టిస్ అనే సిద్ధాంతంతో తమిళగ వెట్రి కళగం పార్టీని విజయ్ ప్రకటించారు. అదే ఏడాది అక్టోబర్ 27న విల్లుపురం జిల్లా విక్రవండిలో తొలి రాజకీయ మహాసభ నిర్వహించగా.. అది సూపర్ సక్సెస్ అయ్యింది. ఆ మహాసభ వేదికగా.. తన పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలు ప్రకటించారాయాన. పెరియార్, అంబేద్కర్, కామరాజ్, వేలు నాచియార్ తదితరుల ఆశయాలపై నడుస్తానని స్పష్టం చేశారు. అప్పటి నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు గుప్పిస్తూ వస్తున్నారు. నీట్, జాతీయ నూతన విద్యా విధానం.. త్రిభాషా సిద్ధాంతం అమలు లాంటి అంశాలతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న అఘాయిత్యాలపై స్పందిస్తూ రాజకీయంగానూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తూ వస్తున్నారు.

# అధికారులను దూషించి కూటమిపై నిందలా..

**పెద్దరికం ముసుగులో కుటిల రాజకీయాలు చేసేది మీరు**
**రామకృష్ణను బలి చేసింది ముమ్మాటికి కేడిఆరే**
**వైసీపీ నేతలపై కూటమి నేతల ఫైర్**

**స్వర్ణసాగరం వాకాడు**

అధికారులను దూర్భాషలాడి కేసులకు కారకులై, కూటమి నేతలపై నిందలేస్తారా అంటూ టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. జడ్పిటిసి రౌతు రామకృష్ణ పై కూటమినేతల అక్రమ కేసులు బనాయించారంటూ వైసీపీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం కూటమి నేతలు స్థానిక ఇరిగేషన్ గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తప్పుడు కేసులు బనాయించే సంస్కృతి టిడిపిలో లేదని, ఆ విధంగా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడాలన్నా తమ అధిష్టానం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదని తెలిపారు. తాను తన వ్యక్తిగత పనులపై ఎంపీడీవోతో మాట్లాడుతుండగా పోలీసులు విచారణ పేరిట అక్కడకు వచ్చారే తప్ప ఆ విచారణలో తాను పక్కన ఉన్నట్లు వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదన్నారు. నిజంగా ఉపాధి హామీ ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూర్చాలని భావనే వైసీపీ నేతలకు ఉంటే గత వైసిపి ఐదేళ్ల పాలనలో బాల్‌రెడ్డిపాలెం పంచాయతీలో ఉపాధి హామీ పనులు ఎందుకు జరిపించలేదంటూ ప్రశ్నించారు. అదే పంచాయతీలో గతంలో టిడిపి సానుభూతి పరులను పంచాయతీ కార్యదర్శి అండతో గ్రామంలో లేరని చిత్రీకరించి పెన్షన్ ఎందుకు ఆపారు..? ఓ భర్త చనిపోయిన మహిళకు పెన్షన్ రాకుండా ఎందుకు అడ్డుకున్నారు..? వారు పేదవారు కాదా ..? ఐదు మంది దళితులపై కేసు పెట్టారని చెబుతున్న వైసీపీ నేతలకు ఏపీవో కూడా దళిత మహిళలే అన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు.

**జడ్పిటిసిని బలిచేసింది ముమ్మాటికి కేడిఆర్ : పాపారెడ్డి**

జడ్పిటిసి రామకృష్ణ ఎదుగుదలను ఓర్చుకోలేక ఆయనను బలి చేసింది కొడవలూరు భక్తవత్సలరెడ్డేనని బిజెపి నేత పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి ఆరోపించారు. అధికా రుల విధులకు ఆటం కం కలిగించారన్న కేసుపై కూటమి జోక్యం ఉందన్న వైసీపీ నేత కొడవలూరు భక్తవత్సల రెడ్డి ఆరోపణలను ఆయన ఖండించారు. ఆ కేసు రాజకీయ ప్రేరేపితమే అయితే ఆ సంఘటన జరిగిన ప్పుడు పక్కనే ఉన్న భక్తవత్సల రెడ్డిని ఎందుకు ముద్దాయిగా చేర్చలేదని ప్రశ్నించారు. నీతి నిజాయితీ అంటూ పెద్దమనిషి ముసుగులో అనేక కుటిల రాజకీయాలకు తెర తీసేది కొడవలూరు భక్తవత్సలరెడ్డేనన్నారు. తలన పెంచి పోషించిన నేదురుమల్లి కుటుంబానికి వెన్నుపోటు పొడిచి తన మిత్రులతో కలిసి రామకుమారుడికి వ్యతిరేకంగా గ్రూపులు కట్టలేదా, దాని నీతి నిజాయితీ గల రాజకీయం అని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. తమ పంచాయతీలో ఎన్నో విషయాలలో తన ప్రమేయం లేకపోయినప్పటికీ హత్యాయత్నం కేసులు పెట్టించారన్నారు. ఈనాడు దళితులపై ప్రేమ వలకబోస్తున్న భక్తవత్సల రెడ్డి జమీన్ కొత్తపాలెం పంచాయతీలో ఐదు మంది మహిళలపై హత్యాయత్నం కేసు నమోదు చేయలేదా ..? తనపై ఓ ఇరిగేషన్ ఏఈ, మహిళ కార్యదర్శి తో కేసులు పెట్టించలేదా..? కోటయ్య అనే వ్యక్తిని అరెస్టు చేయించి రిమాండ్కు పంపలేదా..? నెలరోజుల పాటు గ్రామంలో పోలీ



సులను పెట్టి తమ అనుచరుల ఇల్లకు దూరి బెదిరించలేదా.. జనసేన మండల అధ్యక్షుడుగా ఉన్న రౌతు శివకుమార్ ఫ్లెక్సీలు చించి అతనిపైనే కేసులు పెట్టలేదా.. ఇవన్నీ మొదటి నుంచి ఆద్యం పోస్తున్నది మీరు కాదా అంటూ పురుషోత్తం రెడ్డి ధ్వజమెత్తారు. భక్తవత్సల రెడ్డి, కల్లూరు భాస్కర్ రెడ్డి ఇద్దరు మిత్రులు కలిసి మండలాన్ని దోచుకున్నారని, వైసీపీలో వీళ్లిద్దరు తప్ప బాగుపడ్డ నాయకుడు ఎవరో పేరు చెప్పాలంటూ సవాల్ విసిరారు. ఈ రెండు పంచాయతీలలో ఉపాధి హామీ పనులు ఎవరి హయాంలో ఎక్కువ జరిగాయో కూలీల సంఖ్యను నిగ్గు తేల్చాలన్నారు. అరాచకాలన్నీ భక్తవత్సల రెడ్డి చేసి కూటమి నేతలపై నిందలు వేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి బత్తుల ప్రమీల, దువ్వూరు జనార్దన్ రెడ్డి, దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, తిరుమూరు శ్రీనివాసరెడ్డి, పంత్రంగం అరుణ్ కళ్యాణ్, రౌతు రమణయ్య తదితరులు పాల్గొన్నారు

# నౌక కేంద్రానికి అభిప్రాయ సేకరణ

**వాకాడు స్వర్ణసాగరం**

కేంద్ర ప్రభుత్వం వాకాడు మండలం తూపిలి పాలెంలో ఏర్పాటు చేయనున్న దుగరాజపట్నం నౌక నిర్మాణ కేంద్రానికి భూములు ఇవ్వడం ప్రజలకు ఆమోదయోగ్యమ లేదా అన్న విషయంపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి యువరాజు శుక్రవారం తూపిలిపాలెంలో పర్యటించారు. రైట్ సంస్థ ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన తిలకించారు. అనంతరం ఆయన స్థానికులతో చర్చించారు. నౌకా నిర్మాణ కేంద్రం వల్ల ఈ ప్రాంతంలో కలిగే ప్రయోజనాలను వివరించారు. నిర్మాణ కేంద్రానికి కేటా యించిన భూములు ఆక్వా హేచరీలను పరిశీలించి రైతు లతో చర్చించారు. భూములు ఇవ్వడం పట్ల ప్రజలకు అభ్యంతరం లేదు కదా అని వారిని ప్రశ్నించారు. ఎవరికి అభ్యంతరం లేదని తమ ప్రాంతం అభివృద్ధి చెందాలని భావిస్తున్నామని స్థానికులు ఆయనకు తెలిపారు. ఈ నిర్మాణ



కేంద్రానికి అవస రమైన భూసేకరణపై తాసిల్దార్ రామయ్యను అడిగి తెలుసు కున్నారు. మొదటి విడతలో 10 గ్రామాలలో 2,487 ఎకరాల భూములను గుర్తించామని, అలాగే రెండు మూడు విడతల్లో కూడా భూసేకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎంతోకాలంగా అటవీములను సాగు చేసు



కుంటున్న రైతులకు న్యాయం చేయాలని బిజెపి నేత పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి ప్రిన్సిపల్ కార్యదర్శి విన్నపించారు. ఈ కార్యక్రమంలో జెసి శుభం బన్సల్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా తదితరులు పాల్గొన్నారు

# భాజపాకు మహిళా సారథి?



**దిల్లీ:** సంస్థాగత ఎన్నికల ప్రక్రియను భారతీయ జనతా పార్టీ (భాజపా) ముమ్మరంగా నిర్వహిస్తోంది. జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో నూతన సారథుల నియామకాలు పూర్తి కావాలి. ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులను ఖరారు చేశారు. మధ్యప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాలకూ మరికొన్ని రోజుల్లో కొత్త నేతలను నియమించనున్నారు. ఆ తర్వాత పార్టీ నిబంధనల ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఈసారి భాజపా జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఊహాగానాలు వెలువడుతున్నాయి. జాతీయ అధ్యక్ష పదవి రేసులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ భాజపా ఎంపీ పురందేశ్వరి, భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వానతీ శ్రీనివాసన్‌ల పేర్లు వినిపిస్తున్నాయి. పార్టీలో మహిళలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో మొట్టమొదటి మహిళా నాయకురాలిని ఎన్నుకునేందుకు అధిష్ఠానం చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి.

**నిర్మలా సీతారామన్**

భాజపా అధ్యక్ష పదవి రేసులో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మొదటి స్థానంలో ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. పార్టీలోని అత్యంత ప్రభావవంతమైన మహిళల్లో ఆమె ఒకరు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంలో 2019లో తొలిసారి నిర్మలమ్మ ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి.. ఇప్పటికీ అదే పదవిలో కొనసాగుతున్నారు. ఇటీవల భాజపా ప్రధాన కార్యాలయంలో నిర్మలా సీతారామన్.. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా, పార్టీ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌లను కలిసినట్లు తెలుస్తోంది.

**దగ్గుబాటి పురందేశ్వరి**

రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి భాజపా జాతీయ అధ్యక్ష పదవి రేసులో ఉన్నారు. ఆమె భాజపా ఆంధ్రప్రదేశ్ యూనిట్ చీఫ్‌గా పని చేశారు. ఉగ్రవాదంతో అంటకాగుతూ భారత్‌పై విషం చిమ్ముతున్న పాకిస్థాన్ కుయుక్తుల్ని అంతర్జాతీయ వేదికపై ఎండగట్టేందుకు కేంద్రం ఏర్పాటుచేసిన ఏడు అఖిలపక్ష బృందాల్లోని ఓ బృందానికి పురందేశ్వరి ప్రాతినిధ్యం వహించారు. ఫ్రాన్స్, యూకే, ఈయూ, ఇటలీ, డెన్మార్క్, జర్మనీ దేశాల్లో పర్యటించి.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ప్రపంచ దేశాలకు స్పష్టంచేశారు.

**వానతీ శ్రీనివాసన్**

భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు, తమిళనాడు ఎమ్మెల్యే వానతీ శ్రీనివాసన్ 1993 నుంచి భాజపాలో కొనసాగుతున్నారు. ఆమె 2021 ఎన్నికల్లో.. నటుడు, మక్కల్ నీది మయ్యం వ్యవస్థాపకుడు అయిన కమల్ హాసన్‌ను ఓడించి కోయంబత్తూర్ (దక్షిణ) స్థానాన్ని గెలుచుకున్నారు. 2022లో భాజపా కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు.

## కాంగ్రెస్ తీరు ఇప్పటికైనా మారాలి



**దిల్లీ:** భారత్‌లో మైనార్టీలు అనుభవిస్తున్న వసతులు ప్రపంచంలో ఏ దేశ ప్రజలూ అనుభవించట్లేదని కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. గత 75 ఏళ్లుగా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓ ఓటు బ్యాంకుగా చూస్తోందని విమర్శించారు. దీనివల్ల వారికి నష్టం చేకూరుతోందని.. కాంగ్రెస్‌కు మాత్రమే లబ్ధి కలుగుతోందని అన్నారు. శుక్రవారం ఆయన హజ్ యాత్రపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. మైనార్టీల్లో చాలా మంది ఇప్పటికీ పేదవారిగానే ఉండిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని మండిపడ్డారు. దీనికి స్వస్తి పలకాల్సిన అవసరముందని, ఇప్పటికైనా కాంగ్రెస్ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. మరోవైపు బిహార్ ఎన్నికలపైనా రిజిజు స్పందించారు. ఏఐఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ ఇటీవల ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు లేఖ రాసిన సంగతి తెలిసిందే. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఎంఐఎంను మహాఘట్‌బంధన్‌లో చేర్చుకోవాలని ఆ లేఖ సారాంశం. దీనిపై రిజిజు మాట్లాడుతూ.. " మేం లౌకికవాదులం. కులం, మతం ఆధారంగా రాజకీయాలు చేయం. అలాంటి పార్టీలు మతపరమైనవి. భారత్‌లో అన్ని మతాల ప్రజలు సురక్షితంగా, సమాన హక్కులతో జీవిస్తున్నారు. ఆ కూటమిలో ఏఐఎంఐఎం చేరినా పెద్దగా ప్రభావం ఉండబోదు. కానీ, మతాల ఆధారంగా రాజకీయాలు చేయడం సరికాదు" అని అన్నారు.

## కేరళలో మళ్లీ నిపా వైరస్ కలకలం.. మూడు జిల్లాల్లో అలెర్ట్




**తిరువనంతపురం:** కేరళలో మళ్లీ నిపా వైరస్ కలకలం రేపుతున్నది. ఇద్దరు వ్యక్తుల్లో నిపా వైరస్ లక్షణాలు గుర్తించారు. దీంతో ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మూడు జిల్లాల్లో అలెర్ట్ ప్రకటించారు. కోజికోడ్, మలప్పురంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించగా రెండు అనుమానిత నిపా కేసులు వెలుగులోకి వచ్చాయి. మలప్పురం, పాలక్కాడ్ జిల్లాలకు చెందిన వ్యక్తుల నమూనాలను పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపారు. కాగా, కేరళలో మరోసారి నిపా వైరస్ వ్యాప్తిపై ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ శుక్రవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. కోజికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాల్లో ఆరోగ్యపరంగా హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. కాంటాక్ట్ ట్రేసింగ్, రోగ లక్షణాల గుర్తింపుతోపాటు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి ప్రాంతంలో 26 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఏవైనా అసహజ మరణాలు సంభవించాయా అన్నది తనిఖీ చేయాలని అధికారులను కోరినట్లు వివరించారు.

## బీహార్ ఘట్ బంధన్‌తో మజ్లీస్ బంధం



**పాట్నా :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రాకుండా నిరోధించడమే లక్ష్యంగా తమ పార్టీ బీహార్‌లోని ప్రతిపక్ష మహాఘటబంధన్ నాయకులను సంప్రదించిందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం తెలిపారు. తమ రాష్ట్ర పార్టీ చీఫ్ అఖ్తరుల్ ఇమాన్, కాంగ్రెస్, ఆర్జేడీ, ఇతరులతో కూడిన మహాఘట్బంధన్ నాయకులను సంప్రదించారని, బీజేపీ, దాని మిత్రదేశాలకు వ్యతిరేకంగా పోరాడటానికి ఆసక్తిని వ్యక్తం చేశారని ఒవైసీ అన్నారు. "మా రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్, మహాఘట్బంధన్‌లోని కొంతమంది నాయకులతో మాట్లాడారు, బీహార్‌లో బిజెపి లేదా ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలని మేం కోరుకోవడం లేదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.ఇప్పుడు బీహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలా? వద్దా? అనేది ఈ రాజకీయ పార్టీలపైనే ఆధారపడి ఉంది" అని ఒవైసీ తెలిపారు. బీహార్‌లోని సీమాంచల్ ప్రాంతంలో బలమైన ఉనికిని కలిగి ఉన్న ఎంఐఎం 2022లో దాని ఐదుగురు ఎమ్మెల్యేలలో నలుగురులో చేరడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. తమ పార్టీ సీమాంచల్ నుంచే కాకుండా బయట కూడా అభ్యర్థులను నిలబెడుతుందని ఒవైసీ అన్నారు. "వారు (మహాఘట్‌బంధన్) తమతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా లేకుంటే, తాము ప్రతిచోటా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం.." అని ఆయన అన్నారు. అంతకుముందు బీహార్‌లో ఓటర్ల జాబితాల "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్"ను వ్యతిరేకిస్తూ ఒవైసీ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు."ఇది చట్టబద్ధంగా ప్రశ్నార్థకమైన చర్య అని, ఇది రాబోయే ఎన్నికలలో నిజమైన ఓటర్లకు స్వరం లేకుండా చేస్తుంది" అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. "ఓటరు జాబితాలో నమోదు కావడానికి, ప్రతి పౌరుడు ఇప్పుడు వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో నిరూపించే పత్రాలను మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో కూడా చూపించాల్సి ఉంటుంది. ఉత్తమ అంచనాలు కూడా జననాలలో మూడింట ఒక వంతు మాత్రమే నమోదు అయ్యాయని చెబుతున్నాయి. చాలా ప్రభుత్వ పత్రాలు లోపాలతో నిండి ఉన్నాయి" అని ఆయన ఎక్స్‌లో తెలిపారు. అలాంటి ప్రక్రియ నిర్వహించడం వల్ల పేదలు ఓటర్ల జాబితా నుండి తొలగించబడతారని, ఇది వారి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమేనని కూడా ఆయన వాదించారు.

# వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడం

**ప్రకాశం:** వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులను నిర్లక్ష్యంగా వదిలి వేశారని విమర్శించారు. గత పాలకులు రౌడీయిజం, గుండాయిజం చేశారని ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. మార్కాపురం మండలం నరసింహాపురం వద్ద రూ.1,290 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు.

తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదని... తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదని చెప్పుకొచ్చారు. గొంతులు కోస్తామనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడమని హెచ్చరించారు. మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దామని చెప్పారు. వైసీపీకి 151 సీట్లు వచ్చి... తాను రెండు చోట్ల ఓడినప్పుడు కూడా వారిని ఎదిరించానని గుర్తుచేశారు. సినిమా డైలాగులు నిజ జీవితంలో బాగుండవని చెప్పుకొచ్చారు. తలదించుకుని పనిచేస్తున్న వారిని రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. సామాన్యులను బెదిరించడం వల్లే వైసీపీకి ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు పవన్ కల్యాణ్.

**ప్రకాశం జిల్లా నిర్లక్ష్యానికి గురైంది..**

'నేను ప్రభుత్వ ఉద్యోగి కొడుకును కాబట్టి ప్రకాశం, నెల్లూరుతో సహా ఐదారు జిల్లాలో తిరిగాను. నెల్లూరులో నాకు ఇంటర్‌మీడియట్ సీట్ ఆనం వివేకానంద రెడ్డి ఇప్పించారు. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకు వచ్చేది ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. సైమన్ కమిషన్‌కి ఎదురొడ్డి నిలిచిన ధైర్యవంతుడు ప్రకాశం పంతులు. ప్రకాశం జిల్లాలో అపారమైన ఖనిజాలు ఉన్నాయి. జగన్ హయాంలో అభివృద్ధిలో ఈ జిల్లాని పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేశారు. దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఒంగోలులో రెండు సంవత్సరాలు, కనిగిరిలో ఆరు నెలలు మేము ఉన్నాం. కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్యతో అక్కడి నుంచి వెళ్లిపోయాం. జల్ జీవన్ పనులు మొదటి ప్రయారిటీ ప్రకాశం జిల్లాకి ఇచ్చాం. రౌడీలకు, గుండాలకు భయపడితే రాజకీయాలు చేయలేం. 2029లో వైసీపీ ప్రభుత్వం



అధికారంలోకి వస్తుందని.. మీ అంతు చూస్తామని అంటున్నారు... అసలు మీరు అధికారంలోకి రావాలి కదా?. మీరు ఎలా వస్తారో మేమూ చూస్తాం. వ్యక్తిగతంగా నాకు వైసీపీ నేతలపై కక్ష లేదు. సగటు మధ్యతరగతి మనిషిని భయభ్రాంతులకు గురి చేస్తే దాన్ని ఎదుర్కొని ఇక్కడ దాకా వచ్చాం. మీకు 151 సీట్లు వచ్చి నేను రెండు చోట్ల ఓడిపోయినా మిమ్మల్ని ఎదుర్కొన్నా. నేను సినిమా నుంచి వచ్చిన వాడినే.. కానీ సినిమా డైలాగులు చెప్పను. గొంతులు కోసేస్తాం... మెడకాయలు కోసేస్తాం అంటే మేమైనా చొక్కా విప్పి చూపిస్తామా. సినిమాలో డైలాగులు చెప్పడానికి నేను కూడా నిజం జీవితంలో ఇబ్బంది పడుతుంటా. వైసీపీ నాయకులు అద్భుతమైన పాలన చేసి ఉంటే 11 సీట్లు వచ్చేవి కాదు' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**తప్పులు ఉంటే సరిదిద్దుకుంటాం..**

'11 సీట్లు వచ్చిన పార్టీగా వైసీపీని గౌరవిస్తాం. చంద్రబాబు సారథ్యంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వంలో తప్పొప్పులు ఉంటే చెప్పండి. ఏమైనా తప్పులు ఉంటే మేము సరిదిద్దుకుంటాం. గత వైసీపీ ప్రభుత్వంలో రూ.26వేల కోట్లు జల్ జీవన్ మిషన్ పనులకి కేంద్రం ఇస్తామంటే... రూ.4వేల కోట్లు ఖర్చు చేశారు. వైసీపీ ఖర్చు చేసిన రూ. 4 వేల కోట్లు కూడా వృథా అయ్యాయి. వైసీపీ ప్రభుత్వ తీరుతో ఏపీకి జల్ జీవన్ మిషన్ పనులకి నిధులు ఇవ్వమని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. నేను, సీఎం చంద్రబాబు కేంద్రంతో చర్చలు జరిపితే జల్ జీవన్ మిషన్ పనులకి మొదటి విడత నిధులు విడుదలయ్యాయి. స్వాతంత్ర్యం వచ్చాక ప్రకాశం జిల్లాలో తాగునీటి కోసం ఖర్చు చేస్తున్న అతి పెద్ద ప్రాజెక్ట్ ఇది. ఆంధ్రప్రదేశ్ నుంచి 21 ఎంపీలు గెలవడంతో కేంద్రానికి అది ఆక్సిజన్ అయ్యింది. అందువల్లే ఏపీకి నిధులు వస్తున్నాయి. దేవదాయ శాఖ భూముల జోలికి వెళ్లకండి' అని పవన్ కల్యాణ్ సూచించారు.

**ఆ భూములపై వారు వాలిపోయారు..**

'దేవదాయ, అటవీ శాఖ, ఖాళీగా కనిపించిన భూములపై జగన్ ప్రభుత్వ పెద్దలు వాలిపోయారు. గత ప్రభుత్వంలో ఆక్రమణకి గురైన భూములపై మా ప్రభుత్వం దృష్టి సారించింది. దేవాలయ భూములకు రక్షణ కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంది. ఎన్నికల్లో డబ్బులు పెట్టి గెలిచిన నాయకులు ప్రజలకు ఉపయోగపడాలి. డబ్బులు పెట్టకపోతే ఎన్నికల్లో గెలిచే పరిస్థితి లేదు. వలసలు లేని ప్రకాశం జిల్లాని నేను కోరుకుంటున్నా. జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు ఒకరికొకరు గౌరవించుకోవాలి. గత ప్రభుత్వంలో చంద్రబాబుని జైల్లో పెడితే కొంతమంది జనసేన నాయకులు ఏదో మాట్లాడారు. తెలుగుదేశం బలమైన పార్టీ అని జనసేన నాయకులకు చెప్పా. కూటమి అంటే పిడికిలి... ఏ వేలు లేకపోయినా ఏమీ చేయలేం... ఏకలవ్యుడు పరిస్థితి అవుతుంది. 15 సంవత్సరాలు నిలబెడితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. నా పార్టీ, కూటమి సంక్షేమం కంటే ప్రజల సంక్షేమమే నాకు ముఖ్యం. అధికారం నుంచి వెళ్లిపోయిన గత పాలకులు రెచ్చగొట్టాలని చూస్తున్నారు. వారి మాటలకు రెచ్చిపోవద్దు' అని పవన్ కల్యాణ్ కోరారు.

**బాలినేని శ్రీనివాసరెడ్డిపై పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు**

మార్కాపురం సభలో మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాలినేని శ్రీనివాసరెడ్డి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు. తనకు వ్యక్తిగతంగా ఎవరితో గొడవలు ఉండవు.. మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో సహా ఎవరితో గొడవలు లేవని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ప్రశ్నించానని అన్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి గతంలో తనకు ఎప్పుడూ అండగా నిలబడ్డారని చెప్పుకొచ్చారు. బలంగా మాట్లాడే వ్యక్తి బాలినేని శ్రీనివాసరెడ్డి అని కొనియాడారు. సమస్యపై మంచి అవగాహన ఉన్న వ్యక్తి అని తెలిపారు. రాజకీయాలు సరిగ్గా ఎలా చేయాలో బాగా తెలిసిన వ్యక్తి బాలినేని అని చెప్పుకొచ్చారు. కక్ష సాధింపులకు వెళ్లకుండా.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉన్న వ్యక్తని తెలిపారు. కొత్త కుటుంబసభ్యులు వచ్చినప్పుడు కొన్ని ఇబ్బందులు ఉంటాయని.. రాష్ట్ర క్షేమం, ప్రకాశం జిల్లా సమస్యల కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని పవన్ కల్యాణ్ సూచించారు.

# ల్యాండ్ పూలింగ్.. కండిషన్స్ అప్లై

**విజయవాడ :** ఏపీ రాజధాని అమరావతి కోసం కొత్తగా చేపట్టనున్న భూ సమీకరణకు నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాజధాని అభివృద్ధికి సీఆర్డిఏ పరిధిలో చేయనున్న భూ సమీకరణకు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత భూ సమీకరణ (రూపకల్పన, అమలు) నిబంధనలు 2025 గెజిట్లో నిబంధనలను నోటిఫై చేస్తూ ఏపీ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ జీఓ నంబర్ 118 జారీ చేశారు. రాజధాని అమరావతి పరిధిలోని 217 చదరపు కిలోమీటర్లు మినహా సి ఆర్ డి ఏ మొత్తం ప్రాంతానికి ఈ నిబంధనలు వర్తిస్తాయి. 2014లో అమరావతికి ప్రకటించిన నిబంధనలను దాదాపుగా తాజా భూసేకరణకు వర్తింపజేస్తు న్నారు. విమానాశ్రయాలు, ఓడరేవులు, అన్ని ఇతర అవసరమైన ప్రాజెక్టుల వంటి అవసరమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను నిర్మించడానికి, భూమి సేకరణ విధానం స్వచ్ఛంద పథకంగా రూపొందించారు. ఇది భూ యజమానులు, రాష్ట్రం/అధికార సంస్థ మధ్య పరస్పర ఏకాభిప్రాయం ఆధారంగా ఉంటుంది. ఇది భూమి సేకరణకు ఒక ప్రత్యేకమైన పద్ధతి 'ల్యాండ్ పూలింగ్ పథకం' అమలు చేస్తారు.ల్యాండ్ పూలింగ్ పథకం అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ రూపొందించిన పథకం, భూసేకరణ, పునరావాసం, పునరావాసంలో న్యాయమైన పరిహారం, పారదర్శకత హక్కు చట్టం, 2013లోని సెక్షన్ 107 & 108 కింద అనుమతి కారణంగా. ల్యాండ్ పూలింగ్ పథకంలో పాల్గొనే భూ యజమానులు అప్పగించిన కారణంగా, ఒఖ అఖీఅం చట్టం, 2014లోని సెక్షన్ 48(1) కింద రాష్ట్రం/అధికారికి ప్రాతినిధ్యం వహించే కాంపిటెంట్ అథారిటీ ఇచ్చిన అంగీకారంతో అందించిన భూమిలోని టైటిల్ రాష్ట్రం/అధికారానికి అనుకూలంగా బదిలీ కానుంది. ఒఖ అఖీఅం చట్టం, 2014లోని సెక్షన్ 43(4)(జీ) కింద అంగీకరించిన అభివృద్ధి పథకం ప్రకారం, పునర్నిర్మించిన ప్లాట్‌ను అదే ప్రాంతంలో లేదా ఏదైనా ఇతర సమీపంలో భూమి యజమానికి అనుకూలంగా కేటాయించనున్నారు. చట్టంలోని సెక్షన్ 43(5) & (6) ప్రకారం ల్యాండ్ పూలింగ్ పథకం కోసం ఏదైనా ప్రాంతం ఉద్దేశ్యాన్ని ప్రభుత్వమే గుర్తించి తెలియజేస్తే, అథారిటీ ఆమోదం అవసరం లేదు.కమిషనర్ ల్యాండ్ పూలింగ్ పథకాన్ని కొనసాగించడానికి అథారిటీని గుర్తించి ఆమోదం పొందిన తర్వాత, కమిషనర్/ అధికారి చట్టంలోని సెక్షన్ 55(4) కింద



తన ఉద్దేశ్యాన్ని ప్రకటించడానికి నోటిఫికేషన్ ఎలో సూచించిన ఫార్మాట్‌లో సెక్షన్ 55(5) కింద అభ్యంతరాలను ఆహ్వానించారు.

- పురపాలక శాఖ పట్టా భూములు మెట్ట భూములైతే అభివృద్ధి చేసిన లేఅవుట్‌లో ఎకరానికి 1000 గజాల నివాస స్థలంతో పాటు 250 గజాల కమర్షియల్ ప్లాట్ ఇస్తారు.
- జామ, నిమ్మ, సపోటా వంటి పండ్ల తోటలున్న భూములకు లక్ష రూపాయలు చొప్పున కేవలం ఒక్కసారి పరిహారం చెల్లిస్తారు.
- జరీబు భూములు ఇచ్చే వారికి ఎకరానికి 1000 చదరపు గజాల నివాసం స్థలంతో పాటు 450 చదరపు గజాల కమర్షియల్ ప్లాట్ స్థలం

ఎసైన్డ్ భూములకు, శివాయ్ జమేదార్స్, అభ్యంతరం లేని, అభ్యంతరం ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించి సాగు చేస్తున్న వారికి కేటగిరీల వారీగా వేర్వేరు ప్యాకేజీలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

- ఒకవేళ పట్టా భూములు 1954 కి ముందు, ఆ తర్వాత ఎసైన్ చేసిన భూములు, మాజీ సైనికులు, స్వాతంత్ర్య సమరయోధులు, రాజకీయ బాధితుల భూములకు మాత్రమే కౌలు చెల్లిస్తారు. మిగతా కేటగిరీల భూములకు ఎలాంటి కౌలు చెల్లించరు.
- మెట్ట భూములకు తొలి ఏడాదికి ఎకరానికి రూ.30 వేలు, జరీబు భూములకు రూ.50 వేల చొప్పున కౌలు చెల్లిస్తారు. రెండో ఏడాది నుంచి ముందు ఏడాది ఇచ్చిన దాంట్లో ఏటా 10 శాతం అధికంగా చెల్లిస్తారు. అనధికారిక లేఅవుట్లలోని స్థలాలకు 65 శాతం పరిహారం గానీ, గరిష్టంగా 500 చదరపు గజాల భూమి గానీ పరిహారంగా ఇస్తారు. సీఆర్‌డీఏ/డీటీసీపీ లేదా వీజీటీఎం-ఉడా అనుమతితో వేసిన లేఅవుట్లతో పాటు గ్రామకంఠం, అగ్రహారం, అబాది, విలేజ్ సైట్‌లను తాజా భూ సేకరణ నుంచి మినహాయిస్తారు. బలహీనవర్గాల కోసం ఇళ్లు నిర్మించిన కాలనీలను, విస్తరించిన గ్రామ కంఠాలను మినహాయిస్తారు. అయితే భూసమీకరణ నిర్ణయం ప్రకటించే నాటికి ఉన్నవాటినే పరిగణనలోకి తీసుకుంటారు. భూములు తీసుకునే గ్రామాల్లోని వ్యవసాయ కూలీలు, భూమి లేని నిరుపేదలకు నెలకు రూ.5 వేల చొప్పున 10 సంవత్సరాల పాటు పింఛను ఇస్తారు.

# కొత్త స్ట్రాటజీలో జగన్

-మొదటిపేజీ తరువాయి

చేయడంతో పాటు మహిళ విభాగాన్ని కూడా మరింతగా శక్తిమంతం చేసి అధికార పార్టీకి కంటి మీద కునుకు లేకుండా చేయాలన్న యోచనలో ఉన్నారు.. త్వరలోనే వైఎస్ జగన్ వైసీపీ విద్యార్థి విభాగం, మహిళ విభాగం నేతలతో కూడా సమావేశం అయ్యే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరొక వైపు జగన్ తాను స్వయంగా సమస్యలపై జిల్లాలను పర్యటిస్తూ పార్టీకి మరింత హైప్ తేవాలని ప్రయత్నిస్తున్నారు. ఏ చిన్న అవకాశం వచ్చినా ఏ వర్గాన్ని దూరం చేసుకోకుండా దగ్గరకు తీసుకునే యత్నంలోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. గుంటూరులో మిర్చిరైతులు, పొదిలిలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధరల కోసం వెళ్లి వారితో మాట్లాడిన జగన్ తాజాగా ఈనెల 9న చిత్తూరు జిల్లా మామిడి రైతులతో కూడా సమావేశం కానున్నారు. ఇలా జిల్లా పర్యటనలతో పాటు మరొకవైపు పార్టీ అనుబంధ విభాగాలపై కూడా ఫోకస్ పెట్టారు. వైసీపీ సోషల్ మీడియా వింగ్ ను కూడా బలోపేతం చేసే దిశగా జగన్



ప్రయత్నాలు ప్రారంభించారు. సోషల్ మీడియా వారియర్స్ పై అక్రమ కేసులు పెడుతున్నారని, అయినా బెదరకుండా పనిచేసిన వారికి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతూ వస్తున్నారు. వైసీపీకి సోషల్ మీడియా బలం ఎక్కువ అన్న నేపథ్యంలో ఇటీవల అక్రమ కేసులతో కొంత వెనకబడి ఉండటాన్ని గమనించిన జగన్ ఆ దిశగా వారికి ధైర్యాన్ని కల్పించి, కేసులు వస్తే తాము అండగా ఉంటామని చెబుతున్నారు. మొత్తం మీద పార్టీ నేతలపై జగన్ ఆధారపడకుండా ఇక అనుబంధ విభాగాలను బలోపేతం చేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు కనపడుతుంది.

## ఫ్రీ హెూల్డ్‌కు రైట్ రైట్



-మొదటిపేజీ తరువాయి

అమరావతి

చట్టప్రకారం అర్హత గల భూములకు నిషేధిత జాబితా 22(ఏ) నుంచి స్వేచ్ఛ (ఫ్రీ హెూల్డ్) కల్పించే విషయంలో సత్వరమే నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు రెవెన్యూ శాఖను ఆదేశించారు. ఫ్రీ హెూల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల కొనసాగింపుపై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి వెంటనే ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ విషయంలో ప్రజలు ఇంకెంతకాలం ఇబ్బంది పడాలని, రెవెన్యూ శాఖ ఎందుకు స్పష్టమైన వైఖరి తీసుకోలేదని సీఎం ప్రశ్నించారు. వీలైనంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని రెవెన్యూ శాఖను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రెవెన్యూ శాఖపై సమీక్ష చేశారు. అసైన్డ్ భూములను ఫ్రీ హెూల్డ్ ఎలా చేయాలన్న విషయంలో స్పష్టత ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ అసైన్‌మెంట్ చట్టం-1977 చట్టసవరణ మేరకు అర్హత గల భూములను ఫ్రీ హెూల్డ్ చేసే విషయంలో సత్వరమే నిర్ణయం తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆదేశించారు. పక్కా నిబంధనల ప్రకారం ఉన్న భూములను ఫ్రీహెూల్డ్ చేయాలని సీఎం స్పష్టం చేశారు. 22ఏలోని ఇనాం, చుక్కలు, షరతు పట్టా భూములకూ వర్తించనుంది. జగన్ ప్రభుత్వంలో 2024 మే నాటికి 13.59 లక్షల ఎకరాల భూములను ఫ్రీ హెూల్డ్ చేశారు. అందులో 5.74 లక్షల ఎకరాలను చట్టవిరుద్ధంగా, అక్రమంగా నిషే?ధిత జాబితా నుంచి తొలగించారని రెవెన్యూ శాఖ గుర్తించింది. చట్టప్రకారం, నిబంధనల మేరకు ఫ్రీహెూల్డ్ అయిన భూములు 7.16లక్షల ఎకరాలు ఉన్నాయి. ఇందు లో నిజమైన అసైనీలే పొజిషన్‌లో ఉన్నవాటిని పక్కా రికార్డులను పరిశీలించి రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తారు. ఇకపై అసైన్డ్ చట్టసవ రణ ప్రకారం 20 ఏళ్ల కాలపరిమితి దాటిన భూములు, అసైనీలే పొజిషన్‌లో ఉన్నవాటిని ఏటా ఫ్రీ హెూల్డ్ అయ్యేలా నిర్ణయాలు తీసుకోనున్నారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఈ అంశాలపై మరోసారి చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వానికి సిఫారసులతో కూడిన నివేదిక ఇవ్వనుంది. ఇదంతా జరగడానికి అక్టోబరు దాకా పట్టొచ్చని మంత్రి అనగాని చెప్పారు. అయితే ముఖ్యమంత్రి మాత్రం వీలైనంత త్వరగా ప్రజలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.

**సమీక్షలో కీలక నిర్ణయాలు**

ప్రస్తుతం భూముల రీ సర్వే 2.0 కొనసాగుతోంది. 2027 డిసెంబరు నాటికి రీ సర్వేను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

ఆగస్టు 15 నుంచే రైతులకు కొత్త పాసుపుస్తకాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

రాష్ట్ర, జిల్లా స్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అతిథులు, పెద్దలు వచ్చినప్పుడు గౌరవార్థం కోసం రెవెన్యూ శాఖ నుంచి తహసీల్దార్, ఆర్‌డీఓ, ఇతర అధికారులు ప్రొటోకాల్ డ్యూటీలకు వెళ్తున్నారు. ఇకపై రెవెన్యూ అధికారులు ఆ పని చేయాల్సిన పనిలేదని సీఎం చెప్పారు. ప్రభుత్వ అతిథులు ఏ శాఖకు సంబంధించిన వారు వస్తే సంబంధిత విభాగం అధికారులే ప్రొటోకాల్ డ్యూటీ చేసేలా ఏర్పాట్లు చేయాలని, ఇందుకు విధివిధానాలు జారీ చేయాలని ఆదేశించారు.

గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల రేషనలైజేషన్ జరుగుతోంది. ప్రస్తుతం రీ సర్వే 2.0 కొనసాగుతున్నందున వీఆర్‌ఓ, విలేజ్ సర్వేయర్లను కదిలించవద్దన్న రెవెన్యూ శాఖ వినతికి సీఎం సానుకూలంగా స్పందించారు.

సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న రోవర్ల బిల్లులు చెల్లించేందుకు నిధులు ఇవ్వాలని సీఎం ఆదేశించారు.

వారసత్వ ధ్రువీకరణ పత్రాలు జారీని సులభతరం చేస్తూ రెవెన్యూ శాఖ తీసుకున్న ఫీజుల విధానానికి సీఎం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

పేదలు, జర్నలిస్టు గృహ నిర్మాణంపై ఉన్న చట్టపరమైన వివాదాలు, సమస్యలను అక్టోబరు నాటికి పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.

**'నాలా'పై సీఎం అసంతృప్తి**

ఏపీ వ్యవసాయ భూమి బదలాయింపు చట్టం (నాలా)పై రెవెన్యూశాఖ ఇప్పటివరకు స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. నాలా చట్టం ఉపసంహరణపై ఇప్పటిదాకా ఎందుకు ఫైలు పంపించ లేదని సీఎం ప్రశ్నించినట్లు తెలిసింది. అధికారులు దీనికేదో కారణాలు చెప్పినట్లు సమాచారం.

**ఏఐతో సమస్యల పరిష్కారం: అనగాని**

కృత్రిమ మేధతో భూ సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సీఎం సమీక్ష అనంతరం ఆయన రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీసీఎల్‌ఏ జయలక్ష్మి, అదనపు సీసీఎల్‌ఏ ప్రభాకర్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏఐ టెక్నాలజీతో భూ వివాదాలు కూడా పరిష్కరిస్తామని చెప్పారు. బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో మోసపూరిత రిజిస్ట్రేషన్లు, ఎంట్రీలను అడ్డుకుంటామన్నారు. ఆగస్టు 15న రైతులకు కొత్త పాసుపుస్తకాలు అందిస్తామన్నారు. రెవెన్యూ శాఖ కులధ్రువీకరణ పత్రాలను ఓపెన్ డొమెయిన్‌లో పెట్టాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

## రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది

**గుంటూరు:** కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్న దారుణాలపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ దళిత సర్పంచి నాగమల్లేశ్వర్రావును టీడీపీ నేతలు పట్టపగలే కొట్టి చంపే ప్రయత్నం చేశారు. ఆ ఘటనపై వైఎస్ జగన్ శుక్రవారం (జులై 4) ఎక్స్ వేదికగా స్పందించారు. 'రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నన్స్‌లతో ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోంది. వైఎస్సార్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు, అరెస్టులు, అదీ వీలుకాకపోతే, తనవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు చేయిస్తున్నారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ దళిత సర్పంచి నాగమల్లేశ్వర్రావును పట్టపగలే కొట్టి చంపే ప్రయత్నం చేశారు. దీనికి సంబంధించిన వైరల్ అయిన వీడియో రాష్ట్రంలో మాఫియా, దుర్మార్గపు పాలనను తెలియజేస్తోంది. నాగమల్లేశ్వర్రావు కుటుంబం మొదటినుంచి వైఎస్సార్‌సీపీలో ఉండడం, ప్రజల్లో వారికి మంచి గుర్తింపు ఉండడం టీడీపీ వారికి కంటగింపుగా మారింది. పలుమార్లు బెదిరించినా, భయపెట్టినా వెనకడుగు వేయకపోవడంతో, రాజకీయంగా అక్కడ, ఆ ప్రాంతంలో వైఎస్సార్‌సీపీ ప్రాబల్యాన్ని తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యే తన కార్యకర్తలను పురిగొల్పి ఈ దాడులు చేయించారు. ఆ వీడియోలు చూస్తే, జరిగిన దాడి ఎంత అన్యాయమో, ఎంత హేయమో కనిపిస్తుంది.

## చిన్నారులకు చేయూత

వాకాడు స్వర్ణసాగరం :



స్వర్ణసాగరం ఫౌండేషన్ ఆధ్వర్యం లో శుక్రవారం ఎన్ జె ఆర్ కాలనీలోని అంగన్వాడి చిన్నారుల కు టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా విద్యా సామాగ్రి తో పాటు, పాఠశాల నేమ్ బోర్డు, పిల్లల సౌకర్యార్థం ఫ్యాన్ పంపిణీ చేశారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా దువ్వూరు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, స్వర్ణసాగరం ఫౌండేషన్ పేద ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ దామా విజయకుమార్, అంగన్వాడి వర్కర్ శాంతి, పాల్గొన్నారు

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిల విడుదల కోసం ఏఐఎస్ఎఫ్ డిమాండ్

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా: ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) శ్రీకాళహస్తిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించింది. డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ?6400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని కూడా కోరింది.

ముఖ్యాంశాలు: ?6400 కోట్ల బకాయిలు: డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన కింద ?6400 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. (గమనిక: ఈ మొత్తం డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులందరికీ కలిపి చెందినది)

సర్టిఫికెట్ల సమస్య: బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారు. ఉన్నత చదువులు, ఉద్యోగాలకు ఇది తీవ్ర ఇబ్బంది కలిగిస్తోంది.

యువగలం హామీ: యువగలం పాదయాత్రలో నారా లోకేష్ జీవో నెంబర్ 77ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వ ప్రకటన: అక్టోబర్‌లో విద్యాశాఖ మంత్రి బకాయిలు చెల్లిస్తామని ప్రకటించారు. అయితే, ఇప్పటికీ విద్యార్థుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు.

నిరుద్యోగ సమస్య: సర్టిఫికెట్లు లేకపోవడంతో విద్యార్థులు ఉద్యోగాలు పొందలేకపోతున్నారు. కొందరు నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కూడా వార్తలు వస్తున్నాయి. జీవో నెంబర్ 77: ఈ జీవో వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఏఐఎస్ఎఫ్ ఆరోపించింది.

భవిష్యత్ కార్యాచరణ: జూలై 11న కలెక్టరేట్ వద్ద ఆందోళన, ఆ తర్వాత సీఎం కార్యాలయం వద్ద నిరసన చేపడతామని ఏఐఎస్ఎఫ్ ప్రకటించింది.

ఏఐఎస్ఎఫ్ నాయకుల వ్యాఖ్యలు: బండి చలపతి (ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి): విద్యార్థుల కష్టాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సంబరాలు చేసుకుంటున్నారు, కానీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. కోగిలి మునిచందు (ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి): బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చిన్న చిన్న పనులు చేసుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ?6400 కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు: అభి (ఏఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి) నవీన్ కార్తీక్ పునీత్ సుబ్రహ్మణ్యం ఇతర విద్యార్థులు




# వంగవీటి మోహన్ రంగా గారి జయంతి వేడుకలు





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి పట్టణంలో వంగవీటి మోహన్ రంగా గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు వంగవీటి మోహన్ రంగా సర్కిల్ వద్ద జరిగాయి. వంగవీటి రాధా రంగ మిత్రమండలి అధ్యక్షులు సిద్ధులు గారి ప్రసాద్ మరియు శ్రీకాళహస్తి బలిజ సోదరులు ఈ కార్యక్రమాన్ని ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కార్యక్రమ విశేషాలు: వంగవీటి మోహన్ రంగా గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం నిర్వహించారు.

అంజూరు తారక శ్రీనివాసులు గారి ప్రసంగం: ప్రజానాయకుడు, కార్మికుల బంధువు, బడుగు వర్గాల ఆశాజ్యోతి అయిన వంగవీటి మోహన్ రంగా గారిని స్మరించుకోవడం ఆనందంగా ఉంది. రంగా గారి మరణం తర్వాత దశాబ్దాలు గడిచినా ప్రజలు ఆయనను గుర్తుంచుకోవడం ఆయన చేసిన సేవలకు నిదర్శనం. విజయవాడలో కార్మికుల సమస్యలకు వెంటనే స్పందించేవారు. ప్రతి కార్మికుని ఇంట్లో పెద్దన్నయ్యలా ఉండేవారు. బీబీసీ ఛానల్‌లో ప్రసారమైన మొట్టమొదటి వ్యక్తి రంగా గారు. ఆయన హత్య ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. ఒక సాధారణ ఎమ్మెల్యే హత్యకు ఇంతటి ప్రాధాన్యత రావడం ఆయన ప్రజాభి మా నానికి నిదర్శనం. రంగా గారి ఆశయాలకు అనుగుణంగా అందరం పనిచేయాలి. శ్రీకాళహస్తిలోనే మొట్టమొదట రంగా గారి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తారు. సిద్ధులు గారి ప్రసాద్ ప్రయత్నంతో అన్ని పార్టీల వారు, అన్ని కులాల వారు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అందరం ఐక్యంగా ఉండాలి. లేకపోతే భవిష్యత్తులో నష్టపోతాం. శ్రీకాళహస్తిలో బలిజ కులంపై కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్నాయి. ఆర్థికంగా దెబ్బతీయాలని చూస్తున్నారు. ఉద్యోగాలు ఊడదీస్తున్నారు. వీటన్నింటికీ త్వరలోనే పరిష్కారం చూపిస్తారు. సంఘంలో కలిసి ఉండటం అందరి బాధ్యత.

సిద్ధులు గారి ప్రసాద్ గారి ప్రసంగం: రంగా గారి జయంతికి విచ్చేసిన బలిజ బంధువులకు, ఇతర కులస్తులకు ధన్యవాదాలు. రంగా గారు కేవలం బలిజ కులస్తులకే కాకుండా పేద, బలహీన వర్గాలకు, కార్మికులకు సేవ చేశారు. ప్రతి ఒక్కరి హృదయంలో నిలిచిపోయారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు:కోలా గోవర్ధన్, డి.వి. నారాయణ, అంజూరు వెంకటేష్ బాబు, సిద్ధులు గారి జయబాబు, ఉప్పు కృష్ణయ్య, పూల కృష్ణమూర్తి, పూడి రవి, చిలుకా గోపి, పగడాల రాజు, చింతామణి పాండు, కంటా ఉదయ్ కుమార్, సూరగాలి రమేష్, సూర సురేష్, సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్, చక్రాల మురళి, శ్రీపురం సుధాకర్, ఉత్తరాది శరవణ కుమార్, వల్లం గోపి, చిరంజీవులు, మగరాల గణేష్, అంజూరు కృష్ణ, వేలూరు రమేష్, అంజూరు వెంకీ, గంగాధరం, జనార్ధన, బాలాజీ, తీగల హరికృష్ణ, మధుర సతీష్, కండ్రిగ భాస్కర్, పసుపులేటి నవీన్, దుమ్ము రాయల్, కటికం చందు, మున్నా రాయల్, రవి, ఢిల్లీ రాయల్, రవి రాయల్ తదితరులు.

# శ్రీకాళహస్తి పట్టణంలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



ఒంటరి మహిళలే లక్ష్యం: ఒంటరిగా ప్రయాణిస్తున్న లేదా ఇంట్లో ఒంటరిగా ఉంటున్న మహిళలను ఈ ముఠా టార్గెట్ చేసేది. మాయమా టలతో మోసం: చాకచ క్యంగా మాయమాట లతో మహిళలను మభ్యపెట్టి, వారి నమ్మకాన్ని సంపాదించుకుని నగలు దోచుకునేవారు. ముగ్గురు అరెస్ట్: శ్రీకాళహస్తి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలోని ప్రత్యేక పోలీసు బృందం ముగ్గురు దొంగలను అరెస్టు చేసింది. ఇద్దరు ముఠా సభ్యులతో పాటు, సహకరించిన ఒక బాలుడిని కూడా అదుపులోకి తీసుకున్నారు.

బాలుడి పాత్ర: బాలుడు దొంగలకు సమాచారం అందించడంలో కీలక పాత్ర పోషించాడు.

ఇతర నేరాల అనుమానం: ఈ ముఠా ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దర్యాప్తు కొనసాగుతోంది.

స్థానికుల ప్రశంస: పోలీసుల చర్యలను స్థానికులు ప్రశంసించారు.వివరణ:శ్రీకాళహస్తి పట్టణంలో ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని నగలు దోచుకుంటున్న ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారు ముఖ్యంగా ఒంటరిగా ప్రయాణిస్తున్న లేదా ఇంట్లో ఒంటరిగా ఉంటున్న మహిళలనే టార్గెట్ చేసేవారు. చాకచక్యంగా మాయమాటలతో మహిళలను మభ్యపెట్టి, వారి నమ్మకాన్ని సంపాదించుకుని నగలు దోచుకునేవారు. శ్రీకాళహస్తి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలోని ప్రత్యేక పోలీసు బృందం ఈ ముఠాను పట్టుకుంది. దొంగలను పట్టుకునేందుకు పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. స్థానికుల నుండి సమాచారం సేకరించి, దొంగల ఆచూకీని గుర్తించారు. ఇద్దరు ముఠా సభ్యులను అరెస్టు చేయడంతో పాటు, వారికి సహకరించిన ఒక బాలుడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. బాలుడు దొంగలకు సమాచారం అందించడంలో కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసుల చర్యలను స్థానికులు ప్రశంసించారు.

# కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్రం సుపరిపాలన... సర్పంచ్ సురేందర్ రెడ్డి.




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల ప్రకారం విడవలూరు మండలం దంపూరు పంచాయతీ నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు సర్పంచ్ సురేందర్ రెడ్డి, దూది విజయ రాఘవన్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సంవత్సరం రోజుల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, కరపత్రాల అందజేస్తూ ప్రజలకు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ అన్ని విధాల కృషి చేయడం జరుగుతుందని అన్నారు.గ్రామ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై విశేష స్పందన వస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు శివరామిరెడ్డి, వాసు, చౌదరి, క్లస్టర్ ఇన్చార్జిలు నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన MLA కురుగొండ్ల రామకృష్ణ



వెంకటగిరి, జూలై:4 స్వర్ణసాగగరం

14 మందికి 15 లక్షల 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన – వెంకటగిరి MLA కురుగొండ్ల రామకృష్ణ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన వెంకటగిరి నియోజకవర్గంలోని పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 14 మందికి 15 లక్షల 60 వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని (CMRF చెక్కులు) పంపిణీ చేసిన వెంకటగిరి శాసనసభ్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ గారు

# గణనాధుని హుండీ లెక్కింపు పర్యవేక్షిస్తున్న ఈవో పెంచల కిషోర్



హుండీ ద్వారా 22 రోజులు గాను 1,68,18,705 రూపాయలు ఆదాయం

కాణిపాకం, జులై 4 స్వర్ణసాగరం

గణనాధుని హుండీ లెక్కింపు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 22 రోజులకు రాబడిన ఆదాయం 1,68,18,705 రూపాయలు,బంగారం 52 గ్రాములు,వెండి 1.కిలో 4 గ్రాములు,గో సంరక్షణ హుండీ ద్వారా 16,783 రూపాయలు.నిత్య అన్నదానం హుండీ ద్వారా 38,751 రూపాయలు.ఫారిన్ కరెన్సీ యు ఎస్ ఏ 980.డాలర్స్. సింగపూర్33.డాలర్స్.మలేషియా64.రింగ్గిట్స్. యూఏఈ25. ధీరమ్స్.కెనడా 140.డాలర్స్. ఆస్ట్రేలియా 75 డాలర్స్ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ తెలిపారు, ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, డి.ఈ.ఓ సాగర్ బాబు, చిత్తూరు అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, ఏఈఓలు ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు,హరిమాధవరెడ్డి, ధనంజయ, ప్రసాద్, ధనపాల్, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీధర్ బాబు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కర్గే బహిరంగ సభ కు తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 04




మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం హుజూర్ నగర్ నుండి హైదరాబాద్ ఎల్బి స్టేడియం తరలి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు సన్న బియ్యం పథకం.ఉచిత విద్యుత్,మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం,రైతన్నలకు రైతు భరోసా పథకం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ఆయన అన్నారు.కావున రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ స్థాయి మరియు పట్టణ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి బొడ్డు గోవిందరావు,మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం శ్రీనివాస్,మూడో వార్డు ఇంచార్జ్ గంజి శివ, ఎన్.ఎస్.ఇవై పట్టణ అధ్యక్షులు ఎస్కే ముస్తఫా,సోషల్‌మీడియా మోహన్ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలు తమకు కొత్త కాదని,అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు**

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 04**

డి వై ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ మరియు నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన పిలుపు మేరకు ఉద్యోగాల సాధన కోసం శుక్రవారం హలో నిరుద్యోగి – సెక్రటేరియట్ ఛలో ముట్టడి"కార్యక్రమానికి వెళ్లనీయకుండా గురువారం అర్ధరాత్రి నుండి రాష్ట్ర వ్యాప్తంగా,జిల్లాల వ్యాప్తంగా డి వై ఎఫ్ ఐ నాయకులను,కార్యకర్తల ఇళ్లకు వెళ్ళి అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడాని డి వై ఎఫ్ ఐ సూర్యాపేట జిల్లాఉపాధ్యక్షులు మీసాల వీరబాబు తీవ్రంగా ఖండించాడు నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను,నిరుద్యోగ హామీలను అమలు చేయాలని నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని తలపెట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడికార్యక్రమానికి వెళ్లకుండా శుక్రవారం నాడు అక్రమంగా హుజూర్ నగర్ డివైఎఫ్ఐ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం జరిగింద న్నారు.ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ,నిరుద్యోగ జేఏసీ ఛలో సెక్రటేరియట్ డిమాండ్స్ అయిన1) కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి.2)అన్ని ఉద్యోగాల ఖాళీల భర్తీకి వెంటనే నోటి ఫికేషన్ లను విడుదల చేయాలి.3)నిరుద్యోగ భృతి నెలకు రూ.4000 వేలు ఇవ్వాలి. 4)రాజీవ్ యువ వికాస్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలన్నారు పట్టణ కమిటీ ని ముందస్తు అరెస్టు చేయడం ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గొబ్బి రాము,డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్,పట్టణ ఉపాధ్యక్షులు రామాల అనిల్,కమిటీ సభ్యులు నక్కిన బోయిన శంకర్,సాయి తదితరులు పాల్గొన్నారు.




# "సుదీర్ఘ కాలం తర్వాత వెంకనపాలెం ' రోడ్డుకుమోక్షం "




**రూ 70 లక్షలతో పనులు ఎమ్మెల్యే సోమిరెడ్డికి గ్రామస్తుల అభినందనలు**

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 4**

మండలంలోని వెంకన పాలెం పంచాయితీ రాజ్ రోడ్డు నిర్మాణానికి రూ 70 లక్షలతో ఆమోదం పొంది పనులు ప్రారంభం కానున్నాయి ఈ రోడ్డు మార్గంలో అనేక హేచరీలు ఇతర పరిశ్రమలు అధికంగా ఉండడంతో నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గం గుండా ప్రయాణించేవి. గతంలో అనేక పర్యాయాలు ఈ రోడ్డు మరమ్మత్తులపై ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తెచ్చిన అవి కార్యరూపం దాల్చలేదు టిడిపి అధికారంలోకి రావడంతో సుదీర్ఘకాలం తర్వాతపరిస్థితిని గమనించినసర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి టిడిపి స్థానిక నేత సౌత్ ఆ ములూరుసాగునీటి సంఘం అధ్యక్షులు చింతాసీతారామయ్య గ్రామస్తులుఎమ్మెల్యే దృష్టికి ఈ రోడ్డు పరిస్థితిని గుర్తు చేశారుదీంతో ఆయన స్పందించి రూ 70 లక్షలతో రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు ఈ పనులు ప్రారంభానికి నోచుకోవడంతో స్థానిక టిడిపి నేతలు ప్రజలు ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు

# శ్రీసిటీని సందర్శించిన రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ

**శ్రీసిటీ,స్వర్ణ సాగరం జూలై 04, 2025:**






ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ డాక్టర్ గెడ్డం శేఖర్ బాబు శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ ఆయనకు సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ఉన్నతాధికారులతో చర్చల అనంతరం ఆయన స్థానిక మొండెలెజ్, లావాజా, బ్లెండ్‌హబ్, టాటా ఫుడ్స్ తదితర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను సందర్శిం చి, ఆయా సంస్థల ప్రతినిధులతో సంభాషించారు.

# జనసైనికుడు దగ్గోలు సుమన్ జన్మదిన వేడుకలు



**ముత్తుకూరు స్వర్ణ సాగరం జూలై 4**

జన సైనికుడుసుమన్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని బ్రహ్మదేవం అంగన్వాడి స్కూల్లో పిల్లలకు స్లేట్లు , నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగిందిలిసర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు అధ్యక్షతన అదే పార్టీకి చెందిన ముత్తుకూరు మండలం బ్రహ్మదేవ పంచాయతీ లింగాయ్య పాలెం నివాసి దగ్గోలు సుమన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారుప్రతి ఒక్క జన సైనికుడు తమ పుట్టినరోజు గాని పెళ్లి రోజు గాని జరుపుకునేటప్పుడు పేద గిరిజన కాలనీల నందు అంగనవాడి స్కూల్ నందు జరుపుకొని అక్కడ అన్నదానం పిల్లలకి ఉపయోగపడే నోట్ బుక్స్ పలకలు పంపిణీ చేసే విధంగా జరుపుకుంటారని మనస్ఫూర్తిగా కోరుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్నటువంటి మా జన సైనికుడు పవన్ కళ్యాణ్ వీరాభిమాని దగ్గోలు సుమన్, వాళ్ళ గ్రామంలోని అంగన్వాడి స్కూల్ పిల్లలకి పలకలు, బలపాలు నోట్ బుక్స్ బిస్కెట్ ప్యాకెట్స్ అందివ్వడం జరిగింది. ఇలాగే ప్రతి ఒక్కరు కూడా నడుచుకుంటే సమాజంలో కొంతమందికి మంచి చేసిన వాళ్ళం అవుతామని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు ,సందూరి శ్రీహరి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బోలా అశోక

# జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కు గణ సన్మానం

**నాగలాపురం స్వర్ణ సాగరం జూలై 04:**



నాగలాపురం మండల కేంద్రంలోని స్థానిక పంచాయతి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న ప్రవీన్ కుమార్ బదిలీపై కార్వేటి నగరంకు వెళ్లారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నదొరై సుధా ఆధ్వర్యంలో స్థానిక పంచాయతి కార్యాలయంలో ప్రవీన్ కుమార్ కు మాలవేసి,శాలువ కప్పి సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో పలు అధికారులు, వైఎస్సార్సిపీ పార్టి సీనియర్ నేతలు,ప్రజా ప్రతినిదులు,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# "గాంధీజీ ఆశ్రమంలో 'మన్నెంవీరుని' జయంతి





**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 4**

మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలోశుక్రవారం ఆశ్రమ కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఇందుకూరుపేట బిజెపి మండలాధ్యక్షులు కైలాసం.శ్రీనివాసులురెడ్డి, మరియు బిజెపి మండల ఉపాధ్యక్షుడు దువ్వూరు.రామ్మోహన్ రెడ్డి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కో కన్వీనర్ నెల్లూరు రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు . మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. సీతారామరాజు రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కునుకులేకుండా చేసిన సీతారామరాజు.తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారు. ఆశ్రమ కమిటీ సభ్యులు కందికట్టు. రాజేశ్వరి మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో తెల్ల దొరలకు సింహస్వప్నంగా నిలిచిన పోరాట యోధుల్లో అల్లూరి సీతారామరాజు ఒకరు. అల్లూరి జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్యోద్యమంలో ఓ అధ్యాయం. స్వాతంత్ర్యం పొందటానికి సాయుధ పోరాటం ఒక్కటే అని నమ్మిన అల్లూరి. సీతారామరాజు తన పోరాట పటిమతో బ్రిటిష్ సైన్యాన్ని వణికించారు, ఇలాంటి మహొన్నత వ్యక్తుల జయంతి కార్యక్రమాన్ని స్వతంత్ర పోరాట కేంద్రమైన మన గాంధీ ఆశ్రమంలో జరుపుకోవడం ఆనందదాయకమైన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సార్వత్రిక సమ్మెకు సిఐటియు పిలుపు (జూలై 9)




**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9వ తేదీన జగనన్న సార్వత్రిక సమ్మె జరగనుంది. ఈ సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ప్రసాదరావు పిలుపునిచ్చారు.శ్రీకాళహస్తి సిఐటియు కార్యాలయంలో సమావేశం: సిఐటియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. సమ్మె యొక్క ఆవశ్యకతను వివరించారు. అన్ని వర్గాల కార్మికులను సమ్మెలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం ఉద్యమించాలని, లేనిచో కార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు.సమావేశంలో పాల్గొన్న నాయకులు: సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య గంధం మణి వెంకటేష్ వేణు రేవతి తదితరులు

ప్రధాన డిమాండ్లు: కార్మికుల హక్కుల పరిరక్షణ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల ఉపసంహరణ

భవిష్యత్ కార్యాచరణ: ప్రభుత్వం డిమాండ్లను పరిగణలోకి తీసుకోకపోతే మరింత తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

సిఐటియు విజ్ఞప్తి: కార్మికులందరూ ఏకతాటిపై నిలబడి సమ్మెను విజయవంతం చేయాలి.

అన్ని కార్మిక సంఘాలు సమ్మెకు మద్దతు ప్రకటించాలి. ప్రభుత్వం కార్మిక వర్గాల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలి. కార్మికుల భవిష్యత్తును సుస్థిరం చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలి. కార్మికుల సమస్యలను ప్రభుత్వం గంభీరంగా పరిగణించాలి.సిఐటియు కార్మిక హక్కుల పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# వెంకటగిరి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదలత్

**వెంకటగిరి, జూలై:4 స్వర్ణసాగరం**



వెంకటగిరి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ జరగనుందని బిఎస్ఎన్ఎల్ జె టి ఓ కామేశ్వరరావు శుక్రవారం తెలిపారు. బీఎస్ఎన్ఎల్ ఫోన్ల తాలూకు వినియోగదారులు తమ బకాయిలను చెల్లించుటకు వినియోగించుకోవాలని బీఎస్ఎన్ఎల్ జె టి ఓ కామేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్లోజ్ చేయబడిన ఫోన్ల తాలూకు బాకీలను వినియోగదారులకు న్యాయ సేవాధికార సంస్థల ద్వారా నోటీసులు ఇచ్చామన్నారు.

# "ఉపాధ్యాయులు" 'మారుతి కుమార్' సేవలు మరువలేనివి

**అభినందన సమావేశంలో విద్యా కమిటీ ఉపాధ్యాయులువిద్యార్థులు**

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం జూలై 4**



మండలంలోని వెంకన పాలెం హరిజనవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బదిలీ అయిన ఉపాధ్యాయులు మారుతి కుమార్ కుఆత్మీయ వీడుకోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ ఉపాధ్యాయులు స్థానిక నేతలు మాట్లాడుతూ మారుతి కుమార్ ఈ పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చారని తన బోధన ద్వారా విద్యార్థులను సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ అభినందన సమావేశంలో స్థానిక నేతలు పి రామకృష్ణ చింతా సీతారామయ్య దుంపల ఏసోబు చెన్నపల్లిపాలెం హెచ్ఎం సాయిప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**కరపత్రాలు పంపిణీ చేసిన సిఐటియు నేత మారు బోయిన రాజా**

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 4**

కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ప్రమాదంలో మరణించిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని జూలై 9న దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని టి పి గూడూరు మండలంలోని మహాలక్ష్మి పురం శరత్ రొయ్యలు ప్రాసెసింగ్ హేచరీలో మరియు వెంకన్నపాలెం గ్రామం లోని మాస్ రొయ్యల ఉత్పత్తి హేచరిలలో కరపత్రాలు పంపిణీ చేసి యాజమాన్యానికి సమ్మె నోటీసులు అందజేశారు . ఈ సందర్భంగా మహాలక్ష్మి పురం శరత్ రొయ్యల ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ వద్ద కార్మికులతో గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా మాట్లాడుతూ.... మనదేశంలో స్వాతంత్రం రాక పూర్వమే



బ్రిటిష్ కాలం నుండి ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926,వర్క్ మెన్ కాంపెన్సేషన్ యాక్ట్ 1923, కనీస వేతనాలు చట్టం 1948, బోనస్, గ్రాడ్యువిటి, పిఎఫ్, ఈఎస్ఐ, వంటి 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి వేసిందని,ఇవి కార్మికుల హక్కులను హరించివేస్తాయి ఇంతటి ప్రమాదకరమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని జులై 9న దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె జరగబోతుందని కార్మిక చట్టాలు అమలు చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికులు ప్రమాదం బారిన పడ్డప్పుడు యాజమాన్యం బాధ్యత వహించి కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని, అదే విధంగా కార్మికుల పట్ల యాజమాన్యం శ్రద్ధ వహించాలని కార్మిక చట్టాల అమలు చేయాలని ఫ్యాక్టరీలలో యాజమాన్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాలని వారికి తెలియజేయడం జరిగింది. జూలై 9న లేబర్ కోడ్స్ రద్దు కోసం కార్మిక చట్టాల అమలు చేయాలని కనీస వేతనాల చట్టం అమలు చేయాలని జరగబోవు సమ్మెలో కార్మికులు పాల్గొని ఐక్యంగా సాధించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నరకూరు సెంటర్ ఆటో యూనియన్ కార్యదర్శి ఆరణి గోపి, చింతా రామసుబ్బయ్య, చింతా శ్రావణ్ కుమార్, దుంపల సునీల్, జెడ్డా లెనిన్,ఆములూరు వెంకటరమణయ్య మరియు ప్రజలు సిపిఎం పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.

# “కూటమి పాలన” ‘స్వర్ణ యుగం ‘

## సూపర్ సిక్స్ పథకాలు అమోఘం
## ఇంటింటికి టిడిపి ప్రచారంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 4

రాష్ట్రంలో కూటమిపాలన స్వర్ణ యుగమని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అధిష్టానం పిలుపుపై ఇందుకూరుపేట మండలం డేవీస్ పేట జగదేవి పేట గ్రామాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆమె ఎమ్మెల్సీ బీజా రవిచంద్రతో కలిసిపాల్గొన్నారు.ఈ సందర్భంగా కూటమిపాలనలో జరుగుతున్న సూపర్ సిక్స్ పథకాలను వాటి అమలు విధానాన్ని వివరించారు.తల్లికి వందనం అన్నదాత సుఖీభవ తదితర పథకాలు ప్రజాదరణ పొందుతున్నాయని పేర్కొన్నారు ఆగస్టు 15 నుంచి మహిళలకుఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణంఅమలు చేస్తున్నట్లు తెలిపారు.మంత్రి లోకేష్ ద్వారా విద్య సంస్కరణలు ఎంతో ప్రయోజనం కలిగిస్తున్నట్లు వివరించారు విద్యా విధానం పూర్తిగా మారినట్లు తెలిపారు .ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఆదరణ పొందుతున్నట్లు చెప్పారు సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం పలికారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్వారా అందుతున్న సహాయ సహకారాలను ప్రస్తావించి ధన్యవాదాలు తెలిపారు/ఎమ్మెల్సీ బీదరవి చంద్ర మాట్లాడుతూఎమ్మెల్యే ద్వారా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని కొనియాడారు ఈ కార్యక్రమం



లోమండల టిడిపి అధ్యక్షులుఏ కోరుకుంటున్నాయన్నారుఈ కొల్లు పవన్ కుమార్ రెడ్డిసీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి చెంచు కిషోర్ యాదవ్ కోడూరు కమలాకర్ రెడ్డి స్థానిక నేతలు తన్నీరు మధు కూకటి వెంకటేశ్వర్లు కే రాజయ్య బి హరి నాయుడు రవి నాయుడు తదితరులు టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# పలు ఉపాధ్యాయులకు సన్మానం



నాగలాపురం -స్వర్ణ సాగరం జూలై 04:

నాగలాపురం మండలం బీరకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.సి.హిమ కుమార్ ఆధ్వర్యంలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ బృందం పూలమాలవేసి సాలువతో ఘనంగా సత్కరించారు.విద్యార్థులకు బోధన, విద్యా ప్రగతి తదితర అంశాలపై బదిలీ అయిన ఉపాధ్యాయులు చేసిన సేవలు ఎనలేనివని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జె.సి.హిమ కుమార్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెలో పాల్గొనండి

ఏర్పేడు- స్వర్ణ సాగరం జూలై 4 :



పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తీసుకొచ్చింది. ఈ లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేలు అందించాలని, ప్రభుత్వ సంస్థల ప్రవేటికరణ విరమణ చేపట్టాలని, స్కీములలో పనిచేసే వారు కార్మికులగా గుర్తించాలని, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ప్రక్రియను రద్దు చేయాలని , సమాన పనికి సమాన వేతనం అందజేయాలనే దృక్పథంతో దేశవ్యాప్తంగా రైతు కార్మిక సంఘం ఆధ్వర్యంలో జూలై 9న చేపట్టబోయే సార్వత్రిక సమ్మెలో మండలంలోని కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని రైతు సంఘం నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రంగయ్య, సిఐటియు నాయకులు కరీముల్లా, సిపిఎం నాయకులు వెంకటాద్రి పాల్గొన్నారు.

# నాకు నా బిడ్డకు దిక్కు ఎవరూ లేరు..











## నాకు న్యాయం చేయండి సారు...
## మృతదేహంతో జాతీయ రహదారిపై ఆందోళనకు దిగిన బాధితులు

పెళ్లకూరు స్వర్ణసాగరం జూలై 4.

దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ నాబిడ్డను ఎత్తుకొని శక్తి కూడా లేనటువంటి నిస్సహాయ స్థితిలో ఉన్న నాకు, నా బిడ్డకు దిక్కెవరూ లేరు,

నాకుటుంబానికి జరిగిన అన్యాయంపై పూర్తిస్థాయిలో విచారించి నిందితులను కఠినంగా శిక్షించాలని

నాకుటుంబానికి న్యాయం చేయాలని బాధితుడు అమాస సాయి పోలీసులను వేడుకున్నా ఘటన స్థానికులను కలిసి వేసింది. శుక్రవారం మండల కేంద్రమైన పెళ్ళకూరు పోలీస్ స్టేషన్ వద్ద, జాతీయ రహదారిపై బాధితురాలు కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి ఆందోళన చేపట్టారు. నిందితులను అరెస్టు చేసే వరకు పోలీస్ స్టేషన్ వదిలి వెళ్ళేది లేదంటూ పోలీసుల కాళ్లు పట్టుకొని వేడుకున్నారు. మండలంలోని పానబాక తూర్పు కండ్రిగ గ్రామానికి చెందిన అమాస దుర్గ (27) గురువారం పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. అయితే అదే ప్రాంతానికి చెందిన నేలం మస్తానమ్మ అబ్దుల్ కలిసి ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుర్గ పై దాడి చేసి తీవ్రంగా కొట్టడమే కాకుండా అక్రమ సంబంధం ఉన్నట్టు స్థానికంగా పుకార్లు చేయడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆమె పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుందని బాధితులు పోలీసులకు విన్నవించారు. ఈ విషయమై బాధితురాలు బంధువులు కుటుంబ సభ్యులు కలిసి పోలీస్ స్టేషన్ కు చేరుకుని జరిగిన విషయంపై పోలీసులకు విన్నవించారు. కానీ అక్కడ పోలీసులు స్పందించకపోవడంతో మృతదేహంతో సహా కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. సార్... అమాయకురాలైనా నాభార్య దుర్గపై ఓవృద్ధుడుతో అక్రమ సంబంధం అంటగట్టి ఎవ్వరూ లేని సమయంలో ఇంట్లోకి చొరబడి నా భార్య దుర్గ పై దాడి చేసి అసత్య ప్రచారం చేసిన మస్తానమ్మ, అబ్దుల్ వల్లే ఆమె పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుందని, నాబిడ్డకు ఇక దిక్కు ఎవరూ లేరని, నాకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలంటూ దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న అమాస సాయి పోలీసులను వేడుకున్నాడు. పోలీస్ స్టేషన్లో న్యాయం జరగడంటూ మృతదేహంతో సహా జాతీయ రహదారు పైకి చేరుకుని బంధువులు కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. దాంతో రహదారి మార్గంలో రాకపోకల స్తంభించాయి. సమాచారం అందుకున్న నాయుడుపేట సీఐ సంగమేశ్వర రావు తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కానీ అక్కడ పరిస్థితి బంధువులు కుటుంబ సభ్యుల రోదనలతో పాటు పోలీసుల కాళ్ల పట్టుకొని న్యా యం చేయాలంటూ బోరున విలపించడం, వాహనాలు రాకపోకలను అడ్డుకోవడం సుమారు గంటసేపు ట్రాఫిక్ స్తంభించింది. బాధితుల ఫిర్యాదు పై కేసు నమోదు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు నచ్చజెప్పడంతో బాధితులు మృతదేహంతో సహా వెనుదిరిగారు.

### దళిత నేత బెన్నీ పై దాడి........

బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్కు చేరుకున్న దళిత నాయకుడు యాగాని బెన్నీ పై పోలీస్ స్టేషన్ వద్ద పునపాక గ్రామానికి చెందిన నరసింహులు, రెడ్డి శ్రీనివాస్, సుమన్ రెడ్డి, తాళ్ల నితిన్, నీలం రాజేష్ తదితరులు కలిసి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో దళిత నాయకుడు బెన్నీకి రక్త గాయాలు అయినాయి. దాంతో పోలీస్ స్టేషన్ వద్ద ఉధృత వాతావరణం నెలకొన్నది. బెన్నీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



## కోట సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్

కోట స్వర్ణసాగరం జూలై 4

వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని కోట ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఎస్సై పవన్ కుమార్ కోట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు లేని ,వాహనాలకు చలానాలు విధించారు.ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోధకులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని,లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని,ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. లైసెన్స్,సి-బుక్,ఇన్సూరెన్స్,హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని ఆయన తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మైనర్లకు,లైసెన్స్ లేని వారికి వాహనాలను ఇస్తే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వాహన యజమానులు,మైనర్ల తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.అనంతరం వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో 90 శాతం ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చునని చెప్పారు.కుటుంబ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కార్తీక్,జాకీర్,పవన్ ఉన్నారు.

# “మహిళలు చిన్నారుల సంరక్షణకే ‘శక్తి యాప్’



## తోటపల్లి గూడూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో పోలీస్ టీం విద్యార్థులకు అవగాహన

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం జూలై 4

నెల్లూరు జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఎస్పీ ఆదేశాల ప్రకారం శుక్రవారం మహిళలు చిన్నారులు రక్షణకై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శక్తి యాప్ పై అవగాహన లో భాగంగా వక్తలుమాట్లాడారు. ప్రధానంగా ఇటీవల కొన్ని విద్యాసంస్థలలోవిద్యార్థినులుమహిళలు చిన్నారులపై జరుగుతున్న అశ్లీల పోకడలను దృష్టిలో పెట్టుకుని బాలికలు తగిన ముందు జాగ్రత్తలు తీసుకునే క్రమంలో రక్షణ చర్యల నిమిత్తం శక్తి యాప్ ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా బాలికల పై ఆయా వ్యక్తులు అనుసరించే ,పోకడ లో భాగంగా స్పర్శలను బట్టి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు సంబంధిత పాఠశాల యాజమాన్యానికి పోలీసులకు తెలిపే క్రమంలో ఈ యాప్ అవసరాన్ని శక్తి యాప్ టీం గుర్తు చేశారు.

ఈ టీం లో ప్రధానోపాధ్యాయులు షేక్ రియాజ్ అహ్మద్ యాప్ టీం సభ్యులుఏఎస్ఐ సుబ్బరాజు హెడ్ కానిస్టేబుల్ శామ్యూల్ కానిస్టేబుల్ రంగయ్య ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ సుప్రియ ఉపాధ్యాయులు విద్యార్థులున్నారు

# జర్నలిస్టులరా కదలిరండి

## టీఎస్ జెఏ ద్వితీయ మహాసభ పోస్టర్లను ఆవిష్కరణ చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 04

జూలై నెల 21వ తేదీన హైదరాబాద్ మహానగరంలో నిర్వహించబోయే తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ద్వితీయ మహాసభను అసోసియేషన్ నాయకులు అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా మోతే మండలానికి సంబంధించిన ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మహాసభకు సంబంధించిన పోస్టర్లను లను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు అసోసియేషన్లకు యూనియన్లకు అతీతంగా ప్రత్యేకంగా నిర్వహించబోయే హలో జర్నలిస్టు చలో హైదరాబాద్ వేదిక లో పాల్గొనడానికి తరలిరావాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేంతవరకు ఉద్యమాలు చేస్తూనే ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము సూర్యాపేట నియోజకవర్గ నాయకులు యాతాకుల మధుసూదన్ మోతే మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏర్పుల సాయి కృష్ణ కోశాధికారి గురజాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


# అల్లూరు సీతారామరాజు జయంతి వేడుకలు

నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 4



నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మన్యం వీరుడుఅల్లూరు సీతారామ రాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, ఎంపీడీవో కె.సురేష్ బాబు తదితరులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నీటిపారుదల సమీక్షా సమావేశం





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

తేదీ: జూలై 4స్థలం: పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్, శ్రీకాళహస్తిఅధ్యక్షత: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డిముఖ్యాంశాలు: నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష: నియోజకవర్గంలో నీటిపారుదల శాఖ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని శాసనసభ్యులు సమీక్షించారు. చర్చించిన అంశాలు: చెరువులు, కుంటల పునరుద్ధరణ కాలువల ఆధునీకరణ కొత్త ప్రాజెక్టుల నిర్మాణం వరద నివారణ చర్యలు రైతులకు సాగునీటి సరఫరా శాసనసభ్యులు జారీ చేసిన ఆదేశాలు: వరద నివారణ: వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో వరద నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజలకు నష్టం కలిగించే అవకాశం ఉన్నందున వరద నివారణ చర్యలను ప్రాధాన్యతాంశంగా పరిగణించాలి. సాగునీరు: రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. రైతులకు సాగునీరు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి. పనుల పూర్తి: పనుల్లో జాప్యం లేకుండా చూడాలి. నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి. పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలి. నాణ్యత విషయంలో రాజీ పడరాదు. సమన్వయం: స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనులు చేపట్టాలి. స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనులు కొనసాగించాలి. ప్రజల అవసరాలను గమనించి, వారి సహకారంతో పనులు చేపట్టాలి. పారదర్శకత: అభివృద్ధి కార్యక్రమాల పట్ల అందరికీ అవగాహన కల్పించాలి. పారదర్శకంగా పనులు చేపట్టాలి. ప్రజల సమస్యలు: ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలి.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ



స్వర్ణ సాగరం బుచ్చి నాయుడు కండ్రిగ

మండల కేంద్రము లోని ప్రాథమిక కేంద్రము ను శుక్రవారం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ విజయవాడ నుండి వైటల్ స్టాటస్టిక్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎం చంద్రశేఖర రావు కాళహస్తి డిప్యూటీ డిఎం హెచ్ ఓ శ్రీమతి డాక్టర్ మృదుల వాణి మరియు తిరుపతి జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ నాగేంద్ర కుమార్ తో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బుచ్చి నాయుడు కండ్రిగను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్స్ రికార్డులను అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది. లేబరేటరీ లోని సౌకర్యాలను రిజిస్టర్స్ ను పరిశీలించి, ఫార్మసీ విభాగంలో మందులను రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. అనంతరం రికార్డులను రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలి అని తెలిపారు. పీహెచ్సీలో కాన్పులు కూడా పెంచాలి అని తెలియజేశారు. ఓపికి వచ్చిన పేషంట్లతో మాట్లాడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యులు పనితీరు సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ట్రీట్మెంటు ,మందులు గురించి అడిగి తెలుసుకోవడం జరిగినది.గత వారం రోజులుగా కురుస్తున్నవర్షాలకు విశ్వ జ్వరాలు ప్రబలించే అవకాశం ఉన్నట్లు వారు తెలిపారు. మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి ,డాక్టర్ ఉదయ్ కుమార్ ,ఆరోగ్య సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# జులై 09వ లేబర్ కోడ్ రద్దు దేశవ్యాప్త సమ్మెకు పిలుపు

## సమ్మె జయప్రదానికి పిలుపునిచ్చిన సిఐటియు మండల అధ్యక్షుడు కాన్జేరి సెల్వరాజు

రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 04





రేణిగుంట సిఐటియు కార్యాలయం వద్ద జరిగిన సిఐటియు మండల విస్తృత స్థాయి సమావేశం సెల్వరాజు అధ్యక్షతన జరిగి ంది. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షుడు కాన్జేరి సెల్వరాజ్ మాట్లాడుతూ మనదేశంలోని పెట్టుబడిదారుల ప్రయో జనాల కోసం కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందని అన్నారు. కార్మిక వర్గానికి నష్టం చేసే ఈ లేబర్ కోడ్స్ ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని అన్నారు. స్కీమ్ వర్కర్లుగా పనిచేసే అంగన్వాడి, ఆశ, సంఘమిత్ర, పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలకు 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలని అన్నారు. సిఐటియు సీనియర్ నాయకులు వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. సుప్రీంకోర్టు చెప్పిన విధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. రేణిగుంట మండలంలో ఉండే కార్మిక, ఉద్యోగ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జూలై 9 తేదీన దేశవ్యాప్త సమ్మె సందర్భంగా ఉదయం 9 గంటలకు రేణిగుంట సిఐటియు కార్యాలయం నుండి బస్టాండ్ వరకు జరిగే ప్రదర్శనలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం సమ్మె కరపత్రాలు, పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి ధనమ్మ అంబికా, బిల్డింగ్ రంగం జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్, రవి మేస్త్రి, లారీ యూనియన్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, దస్తగిరి, ఆటో యూనియన్ నాయకురాలు దీప, వెంకట్రావు, సిఐటియు మండల అధ్యక్షుడు కాన్చేరి సెల్వరాజు, వెంకటరమణ, శ్రామిక మహిళ నాయకురాలు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన 'సిక్కీ' బృందం

## - పారిశ్రామికవాడ ప్రత్యేకతలు, వ్యాపార అవకాశాల పరిశీలన

శ్రీసిటీ,స్వర్ణ సాగరం జూలై 04, 2025:

చెన్నైలోని దక్షిణ భారత వాణిజ్య మరియు పరిశ్రమల మండలి (SICCI) కి చెందిన 22 మంది ప్రతినిధుల బృందం శుక్రవారం శ్రీసిటీని సందర్శించింది. శ్రీసిటీ పారిశ్రామిక కార్యకలాపాలు, ఇక్కడ అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతుల అధ్యయనం మరియు పెట్టుబడి అవకాశాల పరిశీలన దిశగా వీరి పర్యటన సాగింది.శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిసినెస్ డెవలప్మెంట్) బోడ్గన్ జార్జ్ బృంద సభ్యులకు సాదర స్వాగతం పలికారు. చర్చల సందర్భంగా శ్రీసిటీ అత్యుత్తమ మౌళిక సదుపాయాలు, వ్యూహాత్మక స్థానం, వ్యాపారానుకూల పర్యావరణ వ్యవస్థకు సంబంధించి వారికి ప్రదర్శన ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రగతిశీల పారిశ్రామిక విధానాలు, వేగవంత వ్యాపారం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) గురించి వివరించారు. 31 దేశాలకు చెందిన 235 కి పైగా పరిశ్రమలకు నెలవైన శ్రీసిటీలో విస్తృత వ్యాపార అవకాశాలు ఉన్నాయని, వాటిని పరిశీలించి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని వారిని కోరారు. ఈ పర్యటనపై స్పందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, దక్షిణ భారతదేశ వ్యాపార స్వరూపాన్ని రూపొందిం చడంలో సిక్కీ పాత్ర ఎంతో కీలకం, విలువైనదని వ్యాఖ్యానించారు. భారీ పరిశ్రమలకే కాకుండా, చిన్న మరియు మధ్య తరహా సంస్థలకు కూడా శ్రీసిటీ అనువైన గమ్యస్థానంగా మారడానికి వీరి పరిశీలనలు, అభిప్రాయాలు సహాయపడతాయన్నారు. ఈ సందర్శనకు అనుమతి ఇచ్చినందుకు సిక్కీ బృందంలోని మెంటర్ ఇన్ఫోకామ్ ఇండియా డైరెక్టర్ ఎలంగోవన్ రాజశేఖర్ శ్రీసిటీ యాజమాన్యానికి కృత్ఞతలు తెలిపారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక వాతావరణం తమను విశేషంగా ఆకట్టుకుందని పేర్కొన్నారు. వివిధ రంగాలలోని ప్రముఖ వ్యాపార సంస్థలు, కన్సల్టెన్సీ సంస్థల ప్రతినిధులతో కూడిన ఈ బృందం స్థానిక బ్లూ స్టార్, MSR గార్మెంట్స్, బాల్ బేవరేజెస్, మరికొన్ని పరిశ్రమలను సందర్శించింది. సిక్కీ ప్రాజెక్ట్స్ హెడ్ శ్రీమతి ఆర్.శరణ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ పర్యటన కొనసాగింది. 1909లో స్థాపించబడిన దక్షిణ భారత వాణిజ్య మరియు పరిశ్రమల మండలి (SICCI) దక్షిణ భారతదేశంలో వ్యాపారాల ప్రయోజనాలను ప్రోత్సహించడం, పారిశ్రామిక అభివృద్ధి మరియు ఆర్థిక వృద్ధికి మద్దతు లక్ష్యంగా పనిచేస్తున్న స్వయం సాధికార సంస్థ.







# జన్ సురక్ష ఇన్సూరెన్స్ పై అవగాహన కార్యక్రమం






## సున్నా ఖాతాలపై ప్రజల్లో చైతన్యం అవసరం: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మీనా.

వరదయ్యపాలెం,స్వర్ణ సాగరం జూలై 04:

వరదయ్యపాలెం మండలం, ఇందిరా నగర్ పంచాయతీ పరిధిలోని పద్మావతిపురం కమ్యూనిటీ భవనంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో జన్ సురక్ష ఇన్సూరెన్స్ పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మీనా మాట్లాడుతూ,జన్ సురక్ష బీమా,అటల్ పెన్షన్ యోజన, మరియు ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా, (పీఎంఎస్బివై, పీఎం జెబివై, పీఎం ఏపివై )వంటి పథకాలు సామాన్య ప్రజలకు ఆర్థిక రక్షణ కలిగించడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొచ్చినవని వివరించారు. గ్రామీణ ప్రజలు ఈ పథకాల సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు ఆర్థిక భద్రత ఏర్పరచుకోవాలని సూచించారు.సున్నా బ్యాంకు ఖాతాల ద్వారా ఈ పథకాలకు సులభంగా నమోదు చేసుకోవచ్చని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ భవిష్యత్ కోసం ఈ బీమా పథకాలను తప్పనిసరిగా ఎంచుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది పవన్,గోపి,క్యాషియర్ సింధూర,మధుసూదన్ అహమద్ వలి చిన్న పాండూర్ సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్,తేజ క్యాషియర్,సతీష్, పద్మావతిపురం గ్రామస్తులు సల్లా వీరభద్రయ్య,అక్బర్,పలువురు గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు,యువత పాల్గొన్నారు.

# పాము కాటుకి గురై వ్యక్తి మృతి.

ఏర్పేడు- స్వర్ణ సాగరం జులై 4:-



ఏర్పేడు మండలంలోని గుండ్ల కండ్రిక చెందిన వెంకట్రాయలు గతవారం కిందట పాము కాటుకు గురి అయ్యాడు. తిరుపతి రుయా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం నాడు మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి రిషితా రెడ్డి మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి తరలించి పోస్టుమార్టం నిర్వహించి మృతుని కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేవిధంగా చేస్తామని వెంకట్రాయలు మృతికి పూలమాలవేసి నివాళులర్పిచి మనోధైర్యం చెప్పారు.

# గ్రామాభివృద్ధి ప్రణాళికలే గ్రామసభలు



## సర్పంచ్ మోహనప్రియ

ఏర్పేడు స్వర్ణ సాగరం జులై 4

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించబడినది.ఈ కార్యక్రమంలో ముందుగా ఇటీవల గ్రామంలో నూతనంగా పశువైద్యాధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డా?? శిల్పారెడ్డి మరియు పంచాయతీ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఝాన్సిరాణి ని దుశ్శాలువలతో సత్కరించి గ్రామస్తులకు పరిచయం గావించి గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానంగా గ్రామస్తులు గ్రామంలో సేకరించిన చెత్త వేయుటకు స్థలం కేటాయించాలని కోరారు.సర్పంచ్ రెవిన్యూ అధికారులతో సంప్రదించి తగిన పరిష్కారం కోరతానని తెలియపరిచారు. మరి కొంతమంది గ్రామస్తులు పాఠశాలల విలీనం గురించి అడుగగా ఈ విషయంపై ఇటీవల కలెక్టర్ ని కలిసి పరిష్కారం కొరకు అర్జీ ఇచ్చామని తెలిపారు.తదుపరి గ్రామంలో జరగవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించుకొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఝాన్సిరాణి పశువైద్యాధికారి శిల్పరెడ్డి సచివాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ని కలిసి అభినందనలు తెలిపిన గురు ప్రసాద్



నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 4

నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు జిల్లా అభివృద్ధి సమన్వయ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులుగా నామినేట్ కాబడిన గురు ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి అభినం దనలు తెలిపారు.ప్రధానంగా కేంద్రీ య విద్యాలయం అభివృద్ధి పరచడం తో పాటు యూనివర్సిటీలో స్టాఫ్ కొరత తీర్చాలని అదేవిధంగా ఎన్ సి సి ప్రవేశపెట్టాలని సూచించారు.గురు ప్రసాద్ అభ్యర్థనకు ఎంపీ సానుకూలంగా స్పందించారు.ఎంపీ ని కలిసిన వారిలో సింహపురి వైద్య సేవ సమితి కోశాధికారి గుర్రం సుధాకర్ ఉన్నారు

# రోడ్డుపై విచ్చలవిడిగా ఆటోలు

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ



మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో రోడ్డుకు ఇరువైపులా విచ్చలవిడిగా , ద్విచక్ర వాహనాలు,ఆటోలు ఉండడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలకు వెళ్లే రహదారిలో రోడ్డుకి ఇరువైపులా వాహనాలు తొలగించాలని వారు కోరారు.

# శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజస్వామివారి బ్రహ్మోత్సవాలు






స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి

దేవాలయం: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం (శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజస్వామివారి ఆలయం) కార్యక్రమం: వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు అర్జున తపస్సు తేదీ: 4 జూలై, 2025ప్రత్యేక ఆకర్షణ: అర్జున తపస్సు (పాశుపతాస్త్ర ప్రాప్తి ఘట్టం ప్రదర్శన)

ముఖ్యాంశాలు:శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా అర్జున తపస్సు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని ఆశిస్తున్నారు. భక్తులందరూ ఈ పుణ్య కార్యక్రమానికి హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు కోరుతున్నారు.

# ఏడాదిలోని సుపరిపాలన సీఎం చంద్రబాబుకే సాధ్యం




## పార్టీ అధ్యక్షుడు గంధమనేని జై శంకర్ నాయుడు

శ్రీ రంగరాజపురం :స్వర్ణ సాగరం: (జూలై 4)

ఏడాది కాలంలోని సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను సుపరిచితంగా అమలుపరచడం సాధ్యమైందని పార్టీ అధ్యక్షుడు గంధం నేని జయశంకర్ నాయుడు తెలిపారు.ఎస్ ఆర్ పురం మండలం డికె మర్రి పల్లి పంచాయతీలో సుపరిపాలన పై ప్రచార కార్యక్రమం మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విప్ జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరమైన సందర్భంగా పంచాయతీలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండయ్య, జిల్లా నాయకుడు రాజశేఖర్ నాయుడు, పైనేని మురళి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్, మాజీ ఎంపిటిసి వేమన నాయుడు ,బాలాజీ నాయుడు,నిరంజన్ రెడ్డి, హేమాద్రి యాదవ్, నాయకులు నరేష్, తేజ ప్రసాద్, సూర్య, కుప్పయ్య,వెంకటాచలం, నాగరాజు, గజేంద్ర, మునిరత్నం రెడ్డి,టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అఖండ సాయి నామ సప్తాహ వేడుకల్లో పాల్గొన్న వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్




కనిగిరి స్వర్ణ సాగరం జులై 04

కనిగిరి పట్టణంలోని షిర్డీ సాయిబాబా దేవస్థానంలో అఖండ సాయి నామ సప్తాహ వేడుకల్లో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేదపండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు.ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఘనంగా సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సాయిబాబా ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆయన భగవంతుడు ని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి,గాయం బలరామిరెడ్డి,సూరసాని మోహన్ రెడ్డి,చింతగుంట్ల సాల్మన్ రాజు,పులి శాంతి,సిరుప గోవర్ధన్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, రాచపూడి మాణిక్యాల రావు, రామనబోయిన శ్రీనివాసులు, చింతం శ్రీను,దేవకీ రాజీవ్, యర్రబల్లి దేవరాజు,డాక్టర్ షేక్ నాయబ్ రసూల్,సిగా కృష్ణారావు,దాదిరెడ్డి మాలకొండ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి,నాగమణి,సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

# సత్యవేడు నియోజకవర్గ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డికి నాగలాపురం మండల నేతల ఘన సత్కారం

స్వర్ణ సాగరం నాగలాపురం జులై 04:



సత్యవేడు నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ కొత్తగా నియమించిన నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ను నాగలాపురం మండలానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి గజమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాగలాపురం మండల మాజీ అధ్యక్షుడు ఆర్.భాస్కర్ చెట్టి,నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షుడు ప్రసాద్ రాజు, తిరుపతి పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షుడు యాచంద్ర నాయుడు,మండల క్లస్టర్ ఇంచార్జ్ ఎండి కుమార్,జానకాపురం మాజీ సర్పంచ్ షణ్ముగం,టౌన్ ఫస్ట్ సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థి నాగరాజ్, రాజులకండిగ ఎంపీటీసీ అభ్యర్థి చంద్ర రాజు,స్కూల్ చైర్మన్ సుబ్రహ్మణ్యం, నెల్సన్ మండేలా,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి ఫ్లోరైడ్ త్రాగునీటి సమస్య పై వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి స్వర్ణ సాగరం జులై 04

కనిగిరి నియోజకవర్గంలో ప్రధాన సమస్యగా ఉన్న ఫ్లోరైడ్ ను పరిష్కరించాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి శుక్రవారం మార్కాపురం కు విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వినతి పత్రం అందజేశారు.ఫ్లోరైడ్ నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి కనిగిరి ప్రాంత ప్రజలకు సాగర్ జలాలు అందించెందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా విధింపు.



చిత్తూరు, స్వర్ణసాగరం,జులై 4

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై మరియు బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్న చిత్తూరు జిల్లా పోలీసులు.చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ టి. సాయినాథ్ నేతృత్వంలో చిత్తూరు ఒకటవ పట్టణ ఇన్‌స్పెక్టర్ మహేశ్వర్ డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ తనిఖీల్లో 36 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. వారిని రెండవ తరగతి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఇందులో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన 6 మందికి రూ.60,000 జరిమానా, బహిరంగంగా మద్యం సేవించిన 30 మందికి రూ.30,000 జరిమానా విధించబడింది. మొత్తం రూ.90,000 జరిమానాలు విధించబడ్డాయి.ఈ సందర్భంగా ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయి. ఈ రకమైన చర్యలు తీవ్రంగా తీసుకుంటామని, ఎవ్వరైనా నియమాలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధిస్తామని" హెచ్చరించారు.ప్రజలందరూ చట్టాలు పాటిస్తూ బాధ్యతతో ప్రవర్తించాలని సూచించారు.

# ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు

నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 4



నాయుడుపేట పట్టణంలో శుక్రవారం చాగంటి సత్సంగం ఆధ్వర్యంలో ప్రముఖ ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గడియారం సెంటర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చాగంటి సత్సంగం కమిటీ సభ్యులు మెంటా మల్లికార్జున,గూడూరు కిషోర్ కుమార్,బాబు రెడ్డి, అవధానం సుధీర్,రాజేష్,సూర్య, కిరణ్,సురేష్ స్వామి,కొప్పోలు సుబ్రమణ్యం,అంకయ్య,శశి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రికృషి



## ఎమ్మెల్యే సోమిరెడ్డి సుపరిపాలనలో భాగంగా ఇంటింటి ప్రచారం

వెంకటాచలం స్వర్ణ సాగరం జూలై 4

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశిష్ట కృషి చేస్తున్నట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని తాటిపర్తి పాలెం గ్రామంలో ఎమ్మెల్సీబీద రవిచంద్ర ఏపీఇన్ఫ్యాండ్వాటర్ వేస్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ జెడ్ శివప్రసాద్పార్టీ పరిశీలకులు డి పెంచలరావుతో కలిసి గ్రామంలో పర్యటించారుఈ సందర్భంగా కూటమిపాలన ద్వారా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.సూపర్ సెక్స్ పథకాలలో భాగంగా తల్లికి వందనం అన్నదాత సుఖీభవ ఇతర పథకాలు ప్రజాధరణ పొందుతున్నాయన్నారుఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలోఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా వైసీపీ నేతలపై విమర్శలు గుప్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# పారదర్శకంగా గ్రామ కమిటీ ఎన్నిక

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

## చుడా చైర్మన్ ..కటారి హేమలత

శ్రీ రంగరాజపురం :స్వర్ణ సాగరం:(జులై 3)






తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని చూడ చైర్మన్ కటారి హేమలత అన్నారు శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో 23 పంచాయితీల కార్యకర్తలతో నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా చుడ చైర్మన్ కటారి హేమలత మాట్లాడుతూ 23 పంచాయితీల్లో కార్యకర్తలు నాయకుల సమన్వయముతోనే గ్రామ కమిటీ అధ్యక్షులను ప్రధాన కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది వీరందరూ సమిష్టిగా పార్టీ బలోపేతానికి కలిసిమెలిసి కృషి చేయాలని వారికి తెలియజేశారు, పార్టీ లో చిన్న చిన్న సమస్యలు ఉంటాయి అందరూ సర్దుకుని పోలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, రాజశేఖర్ నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య , బాలాజీ నాయుడు మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు, బాబు నాయుడు,

# కుమ్మరికుంట దానియేలు ను పరామర్శించి రూ. 10,000/- ఆర్థిక సహాయం చేసిన ఇంచార్జి దద్దాల




కనిగిరి స్వర్ణ సాగరం జులై 04

వెలిగండ్ల మండలం గుమ్మళ్లకర్ర ఎస్సీ కాలనీకి చెందిన కుమ్మరికుంట దానియేలు కిడ్నీ సమస్యతో బాధపడుతున్న విషయం కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలుసుకొని శుక్రవారం ఆయనను పరామర్శించి రూ.10,000/- ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి,అన్ని విధాలుగా మీ కుటుంబానికి అండగా ఉంటామని వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి మండల అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,ముక్కు వెంకటేశ్వర రెడ్డి,గూడూరి అనిల్ కుమార్, తాతపూడినాని,నెహెమియా, శ్యామల ప్రసాద్, మన్నేపల్లి యేసయ్య, మితికాల వెంకట్,ఈర్ల శ్రీను, మోటు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసు ఇచ్చిన వీఆర్ఏలు




కనిగిరి స్వర్ణ సాగరం జులై 04

హనుమంతుడు పాడు మండలం తహసిల్దార్ కు మండల వీఆర్ఏ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇచ్చారు.ఈ సందర్భంగా వీఆర్ఏ సంఘం నాయకులు చింతకుంట్ల ఏసు మాట్లాడుతూ జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో వీఆర్ఏ హక్కుల సాధన కోసం అందరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.లేబర్ కోడ్స్ రద్దు ఉద్యోగ భద్రత కనీస వేతన చట్టం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్స్ సౌకర్యం అర్హత కలిగిన వీఆర్ఏలను వీఆర్వోలుగా ప్రమోషన్లు కల్పించుట ఖాళీ వీఆర్ఏ ఉద్యోగాలు భర్తీ మరణించిన మరణించిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు తిరిగి వీఆర్ఏ గా నియమాకం తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేయనున్నట్లు సంఘం గౌరవాధ్యక్షులు షేక్ మౌలాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగూర్ వలి పిచ్చయ్య జ్యోతి రవి జోసఫ్ అచ్చయ్య గురవయ్య తిరుపాలు రాజశేఖర్ రెడ్డి బాల అంకయ్య నాగూర్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా దేశవ్యాప్తం జరిగే సమ్మె ప్రచార పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆవిష్కరించారు.

స్వర్ణసాగరం



## బికినీ సూట్‌లో గ్లామర్‌తో మతిపోగొడుతున్న ప్రగ్యా జైస్వాల్






# మహేష్, రాజమౌళి సినిమా ఆ ఓటీటీలోనే...

దర్శక దిగ్గజం రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఎస్ఎస్ఎంబి29 సినిమా ఇప్పుడు మన దేశంలోనే కాదు అంతర్జాతీయ స్థాయిలోనూ సినీ వర్గాలను ఆకర్షిస్తోంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ హక్కుల్ని విక్రయించారంటూ వస్తున్న వార్తలు కూడా సంచలనంగా మారాయి. దీనికి కారణం చరిత్రలోనే ఎన్నడూ లేనంత భారీ స్థాయిలో ఈ సినిమా ఓటీటీ హక్కుల ధర పలకడమే. ఇప్పటి దాకా ఓటీటీలో అత్యధిక ధర పలికిన చిత్రంగా రాజమౌళి, రామ్‌చరణ్,ఎన్టీయార్‌ల సినిమా ఆర్ఆర్ఆర్ నిలుస్తోంది. ఆ తర్వాత సుకుమార్, అల్లు అర్జున్‌ల పుష్ప 2, లోకేష్ కనగరాజ్ హీరో విజయ్‌ల తమిళ చిత్రం లియో, అట్లీ, షారూఖ్‌ఖాన్‌ల హిందీ చిత్రం జవాన్, ప్రశాంత్ నీల్, ప్రభాస్‌ల సలార్, ఓంరౌత్, ప్రభాస్‌ల ఆదిపురుష్, సిద్దార్థ్ ఆనంద్, షారూఖ్ ల పఠాన్ చిత్రాలు నిలుస్తున్నాయి ఇవన్నీ రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల మధ్య చెల్లించి నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్‌లు స్వంతం చేసుకున్నట్టు సమాచారం. వీటిలో ఆదిపురుష్, పఠాన్, పుష్ప2 తప్ప మిగిలినవన్నీ నెట్‌ఫ్లిక్స్ ఖాతాలోనే పడ్డాయి. తద్వారా భారతీయ సినిమాలకు అత్యధిక రేట్లకు కొనుగోలు చేయడంలో ఎవరికీ అందనంత స్థాయిలో నెట్‌ఫ్లిక్స్ దూసుకుపోతోంది. అదే క్రమంలో మరోసారి తన సత్తా చాటిన నెట్‌ఫ్లిక్స్ ఎస్ఎస్ఎంబి 29 హక్కుల్ని కూడా దక్కించుకుందని తెలుస్తోంది. ఇటీవలి కాలంలో మరే చిత్రానికి పెట్టనంత ధరను చెల్లించి ఈ చిత్రం పోస్ట్ థియేట్రికల్ ఓటీటీ స్ట్రీమింగ్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసిందని తెలుస్తోంది. తద్వారా ఇది భారతీయ సినిమా చరిత్రలో అతిపెద్ద నాన్–థియేట్రికల్ డీల్స్‌గా నిలుస్తోందని సమాచారం. రాజమౌళి మునుపటి చిత్రం ఆర్ఆర్ఆర్ సైతం నెట్‌ఫ్లిక్స్‌లోనే ఆ సినిమాను కూడా భారీ ధరకు కొనుగోలు చేసిన నెట్‌ఫ్లిక్స్ ప్రారంభంలోనే అద్భుతమైన వీక్షక విజయం అందుకుంది, అంతేకాక ఆ సినిమా పాట ఆస్కార్ అందుకోవడంతో నెట్‌ఫ్లిక్స్‌కు మరోసారి కాసుల పంట పండింది. ఆ అవార్డ్ ద్వారా వచ్చిన ప్రపంచవ్యాప్త గుర్తింపుతో ఓటీటీలో ఆ సినిమాకు వీక్షకులు వెల్లువెత్తారు. దాందో ఆర్ఆర్ఆర్‌కి భారీ ధర చెల్లించినప్పటికీ నెట్‌ఫ్లిక్స్ భారీ లాభాలను ఆర్జించడానికి ఇదో కారణం. ఈ నేపధ్యంలో రాజమౌళి చిత్రాలపై గురి కుదిరిన నెట్‌ఫ్లిక్స్ చాలా ముందస్తుగానే ఓటీటీ హక్కులపై కన్నేసింది. అపజయాలు అంతే తెలియని దర్శకుడు రూపొందిస్తున్న ఎస్ఎస్ఎంబి 29 చిత్రంలో ప్రియాంక చోప్రా వంటి ఇంటర్నేషనల్ స్టార్ ఉండడం అంతర్జాతీయ ప్రేక్షకుల్ని కూడా ఆకట్టుకునే అంశమే. అందుకే ఈ చిత్రం అత్యంత భారీ ధర పలికింది అనుకోవచ్చు. వచ్చే 2027లో విడుదల కానున్న ఈ భారీ చిత్రం ఇంకెన్నో సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

# ‘విశ్వంభర’లో ఊహించని ట్విస్ట్.. చిరు పాటనే రీమిక్స్ చేయబోతున్న మేకర్స్?



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం విశ్వంభర సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. సోషియో–ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమాకి సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను ‘విశ్వంభర’ సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. బాలీవుడ్ నటి మౌని రాయ్ ఈ స్పెషల్ సాంగ్ లో చిరంజీవితో కలిసి స్టెప్పులు వేయనున్నారని కూడా సమాచారం. ‘విశ్వంభర’ సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



## ‘పుష్ప 2’ రికార్డు బ్రేక్ చేసిన ‘హరి హర వీరమల్లు’..

# 24 గంటల్లోనే రికార్డుల మోత!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు నిన్నటినుంచి సంబరాలు చేసుకుంటున్నారు. చాలా రోజులుగా ఫ్యాన్స్ ఎదురుచూసిన హరిహర వీరమల్లు ట్రైలర్ గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ విడుదలైన 24 గంటల్లోనే అద్భుతమైన రికార్డులను సృష్టించి టాలీవుడ్‌లో సరికొత్త చరిత్రను లిఖిస్తుంది. ఇప్పటివరకు 24 గంటల్లో యూట్యూబ్‌లో అత్యధిక వ్యూస్ సాధించిన ట్రైలర్‌గా అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 పేరిటా ఈ రికార్డు ఉండగా.. ఇప్పుడది హరి హర వీరమల్లు సొంతం చేసుకుంది. ఈ చిత్రం కేవలం 24 గంటల్లో తెలుగులో మాత్రమే 48 మిలియన్లకు పైగా (4.8 కోట్ల) వ్యూస్ సాధించి, తెలుగు చిత్ర పరిశ్రమలో 24 గంటల్లో అత్యధిక వ్యూస్ పొందిన ట్రైలర్‌గా నిలిచింది. అలాగే అన్ని భాషల్లో కలిపి ఈ ట్రైలర్ 61.7 మిలియన్లకు పైగా (6.17 కోట్ల) వ్యూస్ సాధించిందని చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. దీంతో టాలీవుడ్ చరిత్రలో ఈ రికార్డు సాధించిన మొదటి చిత్రంగా హరి హర వీరమల్లు రికార్డులకెక్కింది. ఈ ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ స్టైల్, డైలాగ్‌లు, యాక్షన్ సన్నివేశాలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక జూలై 24, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి.